Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను
ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
The Largest Circulated Telugu Fortnightly
సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..
కేంద్ర, రాష్ట ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యూలేషన్ ఇన్‌చార్జిలు కావలెను
వెంటనే కావలెను
• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్‌సి ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు
అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 254 | హైదరాబాద్ | బుధవారం 25 జూలై 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# కేంద్ర రైల్వే, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన కేటీఆర్

## కాజీపేట రైల్వే డివిజన్, మనోహరాబాద్, సిరిసిల్ల, కొత్తపల్లి రైల్వే ప్రాజెక్టు వేగవంతం, టియర్-2 ఐటీ నగరాలకు కేంద్ర సహకారం కోరిన బృందం



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత వద్దిరాజు రవిచంద్ర, రాజ్యసభ సభ్యుడు దామోదర్ రావు, పార్టీ సీనియర్ నేత జాన్సన్ నాయక్ తదితరులు కేంద్ర రైల్వే, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి తెలంగాణకు సంబంధించిన పలు కీలక అంశాలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కేటీఆర్... తమకు రాజకీయాల కంటే తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని, అందుకే రాష్ట్ర ప్రజల తరఫున రైల్వే, ఐటీ రంగాలకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కాజీపేటను కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేయాలని ప్రధానంగా విజ్ఞప్తి చేసినట్లు కేటీఆర్ తెలిపారు. ప్రస్తుతం సౌత్ సెంట్రల్ రైల్వే పునర్విభజన ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ఇదే సరైన సమయమని పేర్కొన్నారు. ప్రతిపాదిత కాజీపేట డివిజన్‌లో కాజీపేటబల్లార్షా, పెద్దపల్లినిజామాబాద్, కాజీపేట ఎర్రుపాలెం, డోర్నకల్‌మణుగూరు, మోతమర్రి విష్ణుపురం, కాజీపేటవంగపల్లి రైల్వే సెక్షన్లను చేర్చాలని సూచించినట్లు చెప్పారు. ఈ డివిజన్ పరిధి సుమారు 2,000 ట్రాక్ కిలోమీటర్ల వరకు ఉంటుందని వివరించారు. రైల్వే ఉద్యోగులు కూడా కాజీపేట డివిజన్ ఏర్పాటుకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని కేటీఆర్

- మిగతా 2వ పేజీలో



# వచ్చేది 'డబుల్ ఇంజిన్ ప్రభుత్వం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

జూలై 28 (ప్రజాతీర్పు): తెలంగాణలో రాబోయే రోజుల్లో బీజేపీ నేతృత్వంలో 'డబుల్ ఇంజిన్ ప్రభుత్వం' ఏర్పాటు కావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దక్షిణ తెలంగాణలో బీజేపీ క్రమంగా బలోపేతం కావడం శుభపరిణామమని, చదువుకున్న యువత పెద్ద సంఖ్యలో పార్టీలోకి చేరుతుండటం మార్పుకు సంకేతమని పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని రక్షించు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్న ఆయన... అనేక దేశాలు క్రిస్టియన్, ముస్లిం దేశాలుగా మారినా సనాతన ధర్మాన్ని ఏ శక్తీ

- మిగతా 2వ పేజీలో



వివిధ శాఖల్లో అమ్యామ్యాలకు అలవాటు పడి కోట్లలో కూడబెట్టిన అధికారుల జాబితా చాంతాడంత ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. పెద్ద తిమింగలాల లెక్కే సుమారు వందకు దగ్గర్లో ఉన్నట్లు తెలుస్తోంది. వారి ఆదాయానికి మించిన ఆస్తుల వివరాలను ఆరు నెలల పాటు నిఘా పెట్టి సేకరించింది.

# షరా.. మామూళ్లే!

## కుప్పలు తెప్పలుగా కోట్ల కట్టలు.. ఏ అధికారిని పట్టుకున్నా బోలెడు అక్రమాస్తులు

- చిట్టా రూపొందిస్తున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు
- జాబితాలో ఉన్నతాధికారులు వందకు పైగానే..
- అన్ని అధికారాలు ఇచ్చిన ప్రభుత్వం
- త్వరలో దాడులకు సిద్ధమవుతున్న ఏసీబీ
- లంచావతారాల గుండెల్లో గుబులు

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

లంచం... లంచం.. లంచం.. ఇప్పుడు రాష్ట్రంలో ఇదో ట్రెండ్‌గా మారింది. ఏ చిన్న స్థాయి అధికారిని పట్టుకున్నా లక్షలు.. కోట్లలో అక్రమాస్తులు బయటపడుతున్నాయి. ప్రజలంతా నివ్వెరపోయేలా అధికారుల వద్ద నోట్ల కట్టలు.. లెక్కకు మించి ఆస్తులు దొరుకుతున్నాయి. ఇవ్వన్నీ చూసి అమ్మో.. ఇన్ని ఆస్తులా.. ఇదంతా ఎలా సంపాదించారు అని ఆశ్చర్యపోవడం అధికారుల వంతవుతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని అవినీతి.. లంచగొండి అధికారుల భరతం పట్టేందుకు సిద్ధమైంది. ఏ శాఖలో చూసినా షరా మామూళ్లే అన్న చందంగా అక్రమాల గుట్టు బయటపడుతోంది. ఇందుకోసం అవినీతి నిరోధక శాఖకు అన్ని అధికారాలు ఇచ్చింది. దీంతో ఏసీబీ అధికారులు అన్ని శాఖల్లోని అవినీతి అధికారుల జాబితా రూపొందిస్తున్నారు. ముఖ్యంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, ఇంజనీరింగ్ , జీహెచ్‌ఎంసీ, ఆర్‌టీఏ, పోలీసు శాఖల్లో క్వాసి-జ్యుడీషియల్, సివిల్ అధికారాలను అడ్డం పెట్టుకుని కోట్ల రూపాయలు గడించిన ఉన్నతాధికారులను టార్గెట్ చేస్తూ పక్కా ఆధారాలతో దాడులకు సిద్ధమవుతున్నారు. ఈ జాబితాలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సైతం ఉన్నట్లు సమాచారం.

### లంచగొండుల జాబితా భారీగానే..

తెలంగాణలోని వివిధ శాఖల్లో అమ్యామ్యాలకు అలవాటు పడి కోట్లలో కూడబెట్టిన అధికారుల జాబితా చాంతాడంత ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. పెద్ద తిమింగలాల లెక్కే సుమారు

- మిగతా 2వ పేజీలో



# ప్రధాని మోదీకి మెటా క్షమాపణలు

## ఆ వీడియో తొలగింపునకు సాంకేతిక సమస్యేనని వెల్లడి

## మోదీ ఫేస్‌బుక్ వీడియోను పునరుద్ధరించిన మెటా

న్యూఢిల్లీ, జూలై 28: ప్రధాని నరేంద్రమోదీ ఫేస్‌బుక్‌లో పోస్టు చేసిన వీడియోను తొలగించిన వివాదంపై మెటా సంస్థ కేంద్ర ప్రభుత్వానికి సోమవారం క్షమాపణలు చెప్పింది. మోదీ వీడియోను ఉద్దేశపూర్వకంగా తొలగించలేదని, కేవలం సాంకేతిక కారణాల వల్ల అలా జరిగినట్లు మెటా స్పష్టం చేసింది. అంతేకాకుండా ఆ వీడియోను అందరికీ కనిపించేలా పునరుద్ధరించామని వెల్లడించింది. నీట్- 2026 పరీక్షల అక్రమాలపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతృత్వంలో విద్యార్థులు సుదీర్ఘ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆ నేపథ్యంలోనే జులై 23న ప్రధాని మోదీ మొదటిసారిగా నేరుగా (జెన్-జీ) యువతను ఉద్దేశించి ఫేస్‌బుక్

- మిగతా 2వ పేజీలో



# ట్రైనీ ఐపీఎస్ కృష్ణారెడ్డి అరెస్ట్

- మిర్యాలగూడలో అదుపులోకి
- అత్తాపూర్ ఠాణాకు తరలింపు
- నేడు ఉప్పరపల్లి కోర్టుకు
- బాధిత మహిళా ట్రైనీ ఐపీఎస్‌కు వైద్య పరీక్షలు
- గొంతు నులిమిన ఆనవాళ్లు, చెంప, కాలిపై గాయాలు



# ప్రహ్లాద్ జోషి అత్యంత నీచమైన వ్యక్తి

## కేంద్ర విద్యాశాఖ మంత్రిపై రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు

## ఎలా నియమించారని మోదీపై విమర్శలు

న్యూఢిల్లీ, జూలై 28: నూతనంగా నియమితులైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి 'అత్యంత నీచమైన వ్యక్తి' అని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. అత్యాచార నిందితులను సమర్థించే వ్యక్తిని విద్యాశాఖ మంత్రిగా నియమించడం ఆశ్చర్యకరమన్నారు. మంగళవారం పార్లమెంట్ బయట ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల నిరసనల నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ బాధ్యతలు అప్పగించిన నిర్ణయాన్ని ప్రశ్నించారు. ప్రహ్లాద్ జోషి బిల్కిస్ బానో కేసులో అత్యాచార నిందితులను సమర్థించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇలాంటి వ్యక్తికి కేంద్రం విద్యాశాఖమంత్రిగా ఎలా బాధ్యతలను అప్పగించిందని

- మిగతా 2వ పేజీలో

# రంగనాథ్ బంతి రేవంత్ కోర్టులో!



## హైడ్రా కమిషనర్‌కు అండగా సర్కార్?

- చట్టపరమైన అంశాల పరిశీలన
- ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం
- ఇప్పటికే ప్రతిపక్షాల ఎదురుదాడి
- సీఎం నిర్ణయంపై ఆసక్తి

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ఏవీ రంగనాథ్. కొన్నాళ్లుగా ఈ పేరు హాట్‌టాపిక్. విశ్వనగరమైన హైదరాబాద్‌లో భూముల రక్షణ, అక్రమ కట్టడాల నియంత్రణ కోసం సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన హైడ్రాకు కమిషనర్. సీఎం రేవంత్ ఆలోచనలకు, విజన్‌కు అనుగుణంగా చెరువుల ఆక్రమణలు, బడా రియల్ ఎస్టేట్ మాఫియాపై ఉక్కుపాదం మోపిన అధికారిగా రంగనాథ్‌కు ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ఉంది. బడా బిల్డర్లు, ఎంతటి రాజకీయ ఒత్తిళ్లు వచ్చినా వెనక్కి తగ్గకుండా రంగనాథ్ క్షేత్రస్థాయిలో దూకుడు ప్రదర్శించారు. అయితే, ఆయనను హైడ్రా కమిషనర్ పదవి నుంచి తప్పించాలని హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఈ ఆదేశాలను అమలు చేయడం కంటే.. చట్టపరంగా వీటిని ఎదుర్కోవాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హైకోర్టు డివిజన్ బెంచ్ ముందు రిట్ అప్పీల్ దాఖలు చేసేందుకు సిద్ధమవుతోంది. సింగిల్ బెంచ్

- మిగతా 2వ పేజీలో



# జపాన్‌లో భూకంపం

## 7.1 తీవ్రతతో ప్రకంపనలు

## షాపింగ్ మాల్ శిథిలా కింది చిక్కుకున్న 50 మంది

## చైనాలోనూ 5.7, 5.8 తీవ్రత నమోదు

టోక్యో, జూలై 28: జపాన్ 7.1 తీవ్రతతో దక్షిణ ప్రధాన ద్వీపమైన క్యూషులోని కుమామోటో ప్రాంతంలో మంగళవారం భారీ భూకంపం సంభవించింది. బలమైన ప్రకంపనల కారణంగా కాషిమా నగరంలోని ఓ షాపింగ్ మాల్‌లో రెండో అంతస్తు కూలిపోయి శిథిలాల కింద 50 మంది

- మిగతా 2వ పేజీలో

# ప్రధాని మోదీకి మెటా క్షమాపణలు

(మొదటి పేజీ తరువాయి)

వేదికగా ప్రసంగించారు. ఆ ఫేస్‌బుక్ వీడియోలో పరీక్ష పేపర్ లీకేజీలకు పాల్పడే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ప్రధాని హామీ ఇచ్చారు. ఇందుకోసం మరింత కఠినమైన చట్టపరమైన నిబంధనలను కేంద్ర మంత్రివర్గం ముందుకు తీసుకువస్తామని వివరించారు. అయితే ఫేస్‌బుక్ జూలై 28 తెల్లవారుజామున ఈ వీడియో యాక్సెస్‌ను కొద్దిసేపు నిలిపివేసింది. దీనితో మోదీ పెట్టిన వీడియో పోస్టు కనిపించకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వం ఈ చర్యను తీవ్రంగా పరిగణించింది. ప్రధాని మోదీ పోస్టు ఎందుకు తొలగించారో చెప్పాలంటూ, మెటా గ్లోబల్ పబ్లిక్ పాలసీ హెడ్‌కు ఐటీ మంత్రిత్వశాఖ సమన్లు జారీ చేసింది. దీనితో దిగి వచ్చిన మెటా కేంద్ర ప్రభుత్వానికి క్షమాపణ చెప్పింది. 'ప్రధాని నరేంద్ర మోదీ వీడియోను తమ ఆటోమేటెడ్ కంటెంట్ ఫిల్టర్లలోని సాంకేతిక లోపం కారణంగా తొలగించాం. ప్రస్తుతం దీనిని తిరిగి పునరుద్ధరించాం' అని మెటా ప్రతినిధి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే మెటా ఇచ్చిన వివరణ సమంజసంగా లేదని, దీనిపై లోతైన చర్చలు అవసరమని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ విషయం ఇంకా 'పరిష్కారం కాలేదు' అని కూడా పేర్కొన్నాయి.

# జపాన్‌లో భూకంపం

(మొదటి పేజీ తరువాయి)

చిక్కుకుపోయారు. భూకంపం వల్ల క్యుషు ఎక్స్‌ప్రెస్‌వే దెబ్బతిన్నది. కుమామోటోలోని 'అయాన్ మాల్'లో పేలుడు సంభవించింది. యాత్సుషిరోలో ఓ భవనం మంటలు చెలరేగాయి. నిప్పన్ పేపర్ ఇండస్ట్రీస్ యాత్సుషిరో మిల్లులో చిమ్నీ కూలిపోయింది. కుమామోటోలో రైలు పట్టాలు తప్పింది. భూకంపం ధాటికి కుమామోటో కోట ప్రహరీ కూలింది. భూకంప కేంద్రం సముద్ర ఉపరితలానికి 10 కి.మీ. లోతులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. నాగసాకి, కగోషిమా, సాగా, ఓయిటా, మియాజాకి ప్రాంతాలకు జపాన్ ప్రభుత్వం అత్యవసర భూకంప, సునామీ హెచ్చరికలను జారీ చేసింది. అనంతరం సునామీ హెచ్చరికలను ఉపసంహరించుకున్నారు. కాగా ఈ భూకంపం వల్ల ముందుజాగ్రత్త చర్యగా 1.50 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

భూకంపం వల్ల 48,300కు పైగా ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. భూకంపంతో అనేక ప్రాంతాల్లోని రోడ్లు, వంతెనలు, భవనాలకు పగుళ్లు ఏర్పడ్డాయి. భూకంపం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధానమంత్రి సనాయే తకాయిచి ఎక్స్ వేదికగా వెల్లడించారు. భద్రతా కారణాల దృష్ట్యా రైళ్ల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. పరిస్థితులను అంచనా వేసేందుకు జపాన్ రక్షణ మంత్రిత్వ శాఖ క్యూషుకు పలు ఎమర్జెనీ హెలికాప్టర్లను పంపింది. అటు చైనాలోని మారుమూల ప్రాంతమైన కింఘై ప్రావిన్స్‌లోనూ 5.7, 5.8 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదయ్యాయని యూఎస్ జియోలాజికల్ సర్వే పేర్కొంది. భూకంప కేంద్రం 10 కి.మీ. లోతులో ఉన్నట్లు స్పష్టం చేసింది. 18 నిమిషాల వ్యవధిలో రెండు భూకంపాలు సంభవించాయని వివరించారు. దీంతో స్థానిక ప్రభుత్వం అప్రమత్తమై ప్రజలకు అలర్ట్ జారీ చేసింది.

# ప్రహ్లాద్ జోషి అత్యంత నీచమైన వ్యక్తి

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. 'దేశంలో యువత విద్యా వ్యవస్థపై నిరసనలు వ్యక్తం చేస్తోంది. ఎంతో మంది విద్యార్థినులు ఆందోళనల్లో పాల్గొన్నారు. వారిపై దాడులు జరిగాయి. అలాంటి సమయంలో అత్యాచార నిందితులను సమర్థించే వ్యక్తిని బీజేపీ విద్యాశాఖ మంత్రిగా నియమించింది. అలాంటి వ్యక్తి కంటే నీచమైన వ్యక్తి మరొకరు ఉండరు. అత్యాచార నిందితులకు రక్షణ కల్పించాలనే వ్యక్తే ఇప్పుడు భారత విద్యాశాఖ మంత్రి' అని రాహుల్ గాంధీ ఆరోపించారు. అంతేకాకుండా ప్రధాని మోదీ నిర్ణయంపై కూడా విమర్శలు చేశారు. 'ప్రధాని స్పందన చాలా విచిత్రంగా ఉంది. ఆయన మంత్రివర్గంలో ఎంతో మంది మంత్రులు ఉన్నారు. వారిలో ఎవరినైనా ఎంపిక చేసుకోవచ్చు. కానీ అత్యాచార నిందితులను రక్షించే వ్యక్తినే ఎంపిక చేశారు. ఇది నిజంగా ఆశ్చర్యకరమైన విషయం' అని అన్నారు. కాగా లోక్‌సభలోనూ జోషిపై ప్రియాంక గాంధీ వాద్రా కూడా ఇవే ఆరోపణలు చేశారు.

# రంగనాథ్ బంతి రేవంత్ కోర్టులో!

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశాలపై స్టే కోరుతూ, హైడ్రా ఒక చట్టబద్ధమైన స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ అని, దాని అధిపతి నియామకం, విధివిధానాలు ప్రభుత్వ కార్యనిర్వాహక పరిధికి చెందినవని అప్పీల్‌లో బలమైన వాదనలు వినిపించే అవకాశం ఉంది. అక్కడా ఉపశమనం లభించకపోతే సుప్రీం కోర్టు మెట్లు ఎక్కాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

### రేవంత్ మానసపుత్రిక

హైడ్రా కమిషనర్ ఎవరన్న సంగతి పక్కన పెడితే ఆ వ్యవస్థ మాత్రం సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేశారు. ఆయనే స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. అంతేకాదు.. అసలు హైడ్రా వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ముందు పార్టీ పరంగా కూడా అధిష్టానం నుంచి ఆయన అనుమతి తీసుకున్నారు. హైడ్రాకు కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి డీజీ ర్యాంకు అధికారిగా ఉన్న రంగనాథ్‌ను నియమించి, ఆయనకు విస్తృతమైన అధికారాలు కట్టబెట్టారు. ఇలా.. ఏర్పాటు చేసిన హైడ్రాకు కమిషనర్‌గా వ్యవహరించిన రంగనాథ్.. సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా మారారు. ఆయన కనుసన్నల్లో, ఆయన ఆకాంక్షల మేరకు రంగనాథ్ నడుచుకున్నారు. ఈ క్రమంలోనే ఎన్ని అవాంతరాలు.. ఇబ్బందులు వచ్చినా రంగనాథ్‌నే కొనసాగించారు. అయితే.. ఇప్పుడు హైకోర్టు నేరుగా ప్రభుత్వాన్ని ఆదేశించడం, రంగనాథ్‌ను తప్పించాలని పట్టుబట్టడంతో సీఎంగా రేవంత్ ఏం చేస్తారన్నది ప్రధాన ప్రశ్న. ఆయన ఏరికోరి తెచ్చుకుని నియమించిన కమిషనర్‌ను ఇప్పుడు చేజేతులా పక్కన పెడతారా? లేక మరోమార్గం అనుసరిస్తారా? అనేది చర్చకు దారితీసింది. ఆయనను కొనసాగిస్తే ప్రతిపక్షాల నుంచి ఎదురుదాడి తప్పదు. ఇప్పటికే బీఆర్ఎస్ ఎదురుదాడి ప్రారంభించింది. రంగనాథ్‌ను తప్పించడం అంటే.. సీఎంను తప్పించడమేనని పార్టీ వర్గాలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో రంగనాథ్ ను కొనసాగించేందుకు రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తలుపు తట్టే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కానీ, ఇక్కడే ఆయనపై నమోదైన 63 కోర్టు ధిక్కరణ కేసులు అడ్డుపడే అవకాశం ఉందని న్యాయవాద వర్గాల నుంచి మరో వాదన వినిపిస్తోంది. సో..ఎలా చూసుకున్నా.. ఇటు రాజకీయంగా.. అటు న్యాయ వర్గాల పరంగా కూడా రంగనాథ్ వ్యవహారంలో సీఎం ఏం చేస్తారన్నది ఆసక్తిగా మారింది.

# వచ్చేది 'డబుల్ ఇంజిన్ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

నిర్మూలించలేక పోయిందని అన్నారు. ప్రస్తుతం యువజన ఉద్యమాల ముసుగులో విదేశీ నిధులు సేకరిస్తూ దేశాన్ని విభజించేందుకు కొన్ని కుట్రలు సాగుతున్నాయని, దేశ సమగ్రతను కాపాడుకోవడానికి ప్రజలంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) ప్రక్రియపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని రాంచందర్ రావు తీవ్రంగా ఖండించారు. ఇది ప్రతి పదేళ్లకు ఒకసారి సాధారణంగా జరిగే ప్రక్రియ మాత్రమేనని, దీనిని అడ్డుపెట్టుకుని అనవసర భయాందోళనలు సృష్టించేందుకు యత్నిస్తున్నారని హెచ్చరించారు. దేశ భద్రత విషయంలో ఎలాంటి ఒడిదుడుకులను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

# కేంద్ర రైల్వే, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు.కేవలం అదేవిధంగా సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు, తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులతో కలిసి ప్రత్యేక హై-లెవల్ కమిటీ ఏర్పాటు చేసి ప్రాజెక్టును నిరంతరం సమీక్షించాలని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయించి కేంద్రం ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ప్రధానమంత్రి ప్రకటించిన 'పీఎం గతి శక్తి' లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలని కోరినట్లు చెప్పారు.

### టియర్-2 ఐటీ నగరాల కోసం

రైల్వే అంశాలతో పాటు తెలంగాణ టియర్-2 ఐటీ నగరాల అభివృద్ధికి సంబంధించిన అంశాలను కూడా కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు కేటీఆర్ తెలిపారు. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఐటీ రంగాన్ని హైదరాబాద్‌కు పరిమితం కాకుండా జిల్లాలకు విస్తరించే దిశగా పనిచేసిందని గుర్తు చేశారు. గ్రామీణ, పట్టణ యువతకు స్థానికంగానే నాణ్యమైన ఉద్యోగాలు కల్పించడం, హైదరాబాద్‌పై ఒత్తిడిని తగ్గించడం లక్ష్యంగా 2020లో రూరల్ టెక్నాలజీ సెంటర్స్ పాలసీ, గ్రిడ్ పాలసీలను తీసుకొచ్చి దాదాపు 50 వేల సాంకేతిక ఉద్యోగాల సృష్టిని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, మహబూబ్‌నగర్, సిద్దిపేట, ఆదిలాబాద్, నల్గొండ జిల్లాల్లో ఆధునిక ఐటీ టవర్లు ఏర్పాటు చేశామని, సైయెంట్, టెక్ మహీంద్రా వంటి ప్రముఖ సంస్థలు వరంగల్‌లో కార్యకలాపాలు ప్రారంభించడం తెలంగాణ టియర్-2 ఐటీ మోడల్ విజయానికి నిదర్శనమని చెప్పారు. అయితే గత రెండేళ్లలో జిల్లాల ఐటీ విస్తరణ మందగించడం, ఆక్యుపెన్సీ తగ్గడం, కొన్ని సంస్థలు కార్యకలాపాలను తగ్గించుకోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ టియర్-2 ఐటీ ఎకోసిస్టమ్ పునరుద్ధరణకు కేంద్ర సహకారం అందించాలని కోరినట్లు తెలిపారు. వరంగల్‌లో ఇండియా ఏ ఐ సెంటర్ లేదా డేటా ల్యాబ్ ఏర్పాటు చేయాలని, కరీంనగర్ లేదా ఖమ్మంలో ఏ ఐ , సైబర్ సెక్యూరిటీ, సెమీకండక్టర్ డిజైన్, డీప్ టెక్ రంగాలపై దృష్టి సారించే ూూ× సెంటర్ ఆఫ్ ఆంట్రప్రెన్యూర్‌షిప్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. అదనంగా మరో టియర్-2 నగరంలో ూూ× కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఇప్పటికే జిల్లాల్లో నిర్మించిన ఐటీ టవర్లను వినియోగిస్తూ కేంద్ర ప్రభుత్వ ూూ×, డిజిటల్ ఇన్నోవేషన్ తదితర సాంకేతిక కార్యక్రమాలను తెలంగాణ జిల్లాలకు విస్తరించాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. తెలంగాణ వద్ద ఇప్పటికే అవసరమైన మౌలిక సదుపాయాలు, విధానాలు సిద్ధంగా ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం సహకరిస్తే తెలంగాణ టియర్-2 నగరాలు మరోసారి ఉపాధి, ఆవిష్కరణల కేంద్రాలుగా ఎదగడమే కాకుండా దేశవ్యాప్తంగా సమతుల్య డిజిటల్ అభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తాయని కేటీఆర్ పేర్కొన్నారు.

# షరా.. మామూళ్లే!

(మొదటి పేజీ తరువాయి)



వందకు దగ్గర్లో ఉన్నట్లు తెలుస్తోంది. వారి ఆదాయానికి మించిన ఆస్తుల వివరాలను ఆరు నెలల పాటు నిఘా పెట్టి సేకరించింది. ఆస్తులను బినామీల పేరిట మార్చడం, రియల్ ఎస్టేట్ రంగాలు, విదేశీ ఖాతాల్లోకి మళ్లించడం వంటి సంక్లిష్టమైన నెట్‌వర్క్‌లను ఏసీబీ ఇంటెలిజెన్స్ ఛేదించింది. లంచం తీసుకుంటూ దొరికిపోయే "ట్రాప్" కేసులతో పాటు, ఆదాయానికి మించిన ఆస్తుల కేసులపైనే ప్రధానంగా దృష్టి సారించడం వల్ల బ్యూరోక్రసీలోని కీలక స్థానాల్లో ఉన్నవారు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

### అధికారుల్లో కలకలం

రాష్ట్రంలోని అవినీతి అధికారుల జాబితా తయారు చేస్తున్నారన్న విషయం తెలిసి అన్ని శాఖల్లో కలకలం రేగుతోంది. రెవెన్యూ , ల్యాండ్ సర్వే విభాగాల్లోని క్వాసి-జ్యుడీషియల్ వివాదాలను పరిష్కరించే క్రమంలో అధికారులు వందల కోట్ల విలువైన వివాదాస్పద భూములను అక్రమంగా క్రమబద్ధీకరించిన ఆధారాలు ఏసీబీ చేతికి చిక్కాయి. పాత క్వాసి-జ్యుడీషియల్ ఆర్డర్లను, సివిల్ కాంట్రాక్టుల మంజూరు ఫైళ్లను తిరగదోడుతుండటంతో గతంలో కీలక పదవుల్లో పనిచేసి, ప్రస్తుతం లూప్‌లైన్ లేదా కీలక శాఖల్లో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు కూడా ఈ ముప్పు పొంచి ఉంది. కేవలం క్షేత్రస్థాయి సిబ్బందిపైనే కాకుండా, అవినీతి మూలాలైన ఉన్నతాధికారుల వైపు ఏసీబీ దృష్టి మళ్లడం పరిపాలనా యంత్రాంగంలో పెద్ద ఎత్తున కలకలం రేపుతోంది. దాడుల సమాచారం ముందుగానే లీక్ కాకుండా ఉండేందుకు అత్యంత రహస్య బృందాలను రంగంలోకి దించడం, సోదాల సమయాన్ని డిజిటల్ సాక్ష్యాలుగా రికార్డు చేయడం వంటి సంస్కరణలు తెచ్చారు. గడిచిన కొద్ది నెలల్లోనే 190కి పైగా కేసులు నమోదు చేసి 14 ఏళ్ల రికార్డును తిరగరాయడం, ప్రభుత్వంలో రాజకీయ సంకల్పం స్పష్టంగా ఉందనడానికి నిదర్శనంగా మారుతోంది. ఈ క్రాక్‌డౌన్ కేవలం అక్రమార్కులను పట్టుకోవడానికే పరిమితం కాకుండా, రాష్ట్ర పౌర సేవల వ్యవస్థలో ఒక స్పష్టమైన హెచ్చరికను పంపడానికి ఉపయోగపడుతుంది. ప్రభుత్వాలు మారినా, పాత అక్రమాలపై విచారణ తప్పదనే భావన అధికారుల్లో కలిగించడం ద్వారా పరిపాలనలో పారదర్శకత తేగలమని ప్రభుత్వం భావిస్తోంది. రాబోయే రోజుల్లో వెలువడే ఐఏఎస్, ఐపీఎస్‌ల అరెస్టులు లేదా దాడుల వార్తలు తెలంగాణ రాజకీయ, పాలనా వర్గాల్లో మరిన్ని ప్రకంపనలు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

# ట్రైనీ ఐపీఎస్ కృష్ణారెడ్డి అరెస్ట్

రంగారెడ్డి, జూలై 28 : తోటి మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ వద్ద మంగళవారం ప్రత్యేక పోలీస్ బృందాలు అదుపులోకి తీసుకుని, రాజేంద్రనగర్ సబ్‌డివిజన్ పరిధిలోని అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హైద రాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతు న్న సమయంలో తనను లైంగికంగా వేధించాడంటూ ఓ మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికా రిణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అత్తాపూ ర్ పోలీస్ స్టేషన్‌లో ఉదయ్ కృష్ణారెడ్డిపై కేసు నమోదైంది. విచారణను ఉమెన్స్ సేఫ్టీ విం గ్‌కు బదిలీ చేస్తూ హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ ఉత్తర్వులు జారీచేశారు. కేసు నమో దు తర్వాత విచారణ నిమిత్తం ఉదయ్ కృష్ణారెడ్డిని సంప్రదించేందుకు పోలీసులు ప్రయత్నించగా, ఆయన ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి పరారీలో ఉన్నారు. ఆయన కోసం పోలీసు లు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించా రు. పక్కా సమాచారంతో మిర్యాలగూడలో ఆయనను గుర్తించిన పోలీసులు అదుపులో కి తీసుకున్నారు. అయితే తాను పరారీలో లేనని, అనారోగ్యంతో ఉన్న నానమ్మను పరామర్శించేందుకు స్వగ్రామానికి వెళ్లానని ఉదయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

లోక్‌సభలో

# పరీక్షా పే చర్చా! లీకులపై లడాయి



- పెల్లెట్ గన్స్ వాడాలని ఎవరు ఆదేశించారు: ప్రియాంక
- విద్యార్థులు వీధుల్లో ఉంటే మోదీ ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేశారు: గొగోయ్
- రామ మందిర విరాళాలు దొంగిలించిన వారు పేపర్ లీక్‌లను ఆపలేరు: అఖిలేష్

న్యూఢిల్లీ, జూలై 28: నీట్ ప్రశ్నాపత్రం లీక్.. జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులపై పోలీసులు విరుచుకుపడటం.. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా నేపథ్యంలో కేంద్రం తీసుకొచ్చిన పేపర్ లీక్ వ్యతిరేక బిల్లు (పబ్లిక్ ఎగ్జామినేషన్స్ చట్ట సవరణ)పై మంగళవారం లోక్ సభలో చర్చ వాడీవేడిగా ప్రారంభమైంది. 10 గంటల పాటు చర్చకు సిద్ధంగా ఉన్న ట్లు కేంద్రం ప్రకటించింది. ఈ బిల్లుపై చర్చను ప్రారంభించిన కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్.. ఈ చట్టాన్ని ముందుగా ఎన్డీఏ ప్రభుత్వమే ప్రవేశపెట్టిందని, స్వతంత్ర భారత దేశంలో ఇది బహుశా మొట్టమొదటిది అని అన్నారు. ఈ బిల్లు భారత పార్లమెంట్ చరిత్రలో ఒక మైలురాయిగా అభివర్ణించారు. నిందితులను కఠినంగా శిక్షించేందుకు బిల్లులో నిబంధనలు రూపొందించామని.. దోషులకు శిక్షలను పదేళ్లకు పెంచామని చెప్పారు. లీకేజీ గ్యాంగ్లకు జరిమానాను రూ. కోటి నుంచి రూ.10 కోట్లకు పెంచామని.. కేసుల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేశామని జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దేశంలో చాలా పేపర్లు లీక్ అయ్యాయన్నారు. అనంతరం మాట్లాడిన కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్.. పరీక్షా పత్రాల పేపర్ లీక్ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో లేదని అన్నారు. రెండేళ్ల క్రితం అసలు బిల్లును ప్రవేశపెట్టినప్పుడు, విద్యా రంగాన్ని బలోపేతం చేసే, పేపర్ లీక్‌లను అరికట్టే చారిత్రాత్మక చర్యగా ప్రభుత్వం దానిని అభివర్ణించిందని గుర్తుచేశారు. ఇప్పుడు ప్రతిపాదించిన సవరణలు కేవలం కంటితుడుపు చర్య అని విమర్శించారు. పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాటం చేస్తుంటే.. మోదీ మాత్రం ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేస్తూ కూర్చున్నారని విమర్శించారు. సోమవారం బీజేపీ నేతలు ధర్మేంద్ర ప్రధాన్‌కు పార్లమెంట్‌లో ఘన స్వాగతం పలకడాన్ని ఆయన తప్పుపట్టారు. తర్వాత మాట్లాడిన బీజేపీ ఎంపీ బాన్సురీ స్వరాజ్.. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు పిలుపునిచ్చినప్పుడు పంజాబ్ విద్యాశాఖ మంత్రి రాజీనామాను డిమాండ్ చేశారా అని గగోయ్‌ను ప్రశ్నించారు. మరోవైపు విద్యాశాఖ మంత్రిగా ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించడం ద్వారా ప్రభుత్వం ప్రధానిని కాపాడిందని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. తమ డిమాండ్లను అంగీకరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన జెన్ జీని ఆయన ప్రశంసించారు. జవాబుదారీతనం అంటే అవినీతిపరుల బ్యాంకు ఖాతాలను నింపగల సామర్థ్యమని బీజేపీ ప్రభుత్వం భావిస్తోందా? అని ఆయన ప్రశ్నించారు. రామ మందిర విరాళాల డబ్బును దొంగిలించిన వారు పేపర్ లీక్‌లను ఆపలేరన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని వెనుకబడినవర్గాల విద్యాహక్కులను దొంగిలించిందని, దేశవ్యాప్తంగా లక్షకు పైగా పాఠశాలలను మూసివేసిందని ఆరోపించారు.

### పోలీసుల తీరు సరికాదు: ప్రియాంకా గాంధీ

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ మాట్లాడుతూ, ఆందోళనకారులపై పెల్లెట్ గన్స్ వినియోగించడాన్ని, లాఠీఛార్జి చేయడాన్ని తప్పుబట్టారు. ఆయుధాలు ప్రయోగించడానికి వారేమైనా ఉగ్రవాదులా అని ప్రశ్నించారు. నిరసనకారులపై పెల్లెట్ గన్స్, బాష్పవాయు గోళాలు, లాఠీచార్జ్, వాటర్ క్యాననన్లను ఉపయోగించాలని ఆదేశించింది ఎవరో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. దేశ యువత తమ ప్రజాస్వామ్య హక్కులను శాంతియుతంగా వినియోగించుకుంటుండగా.. వారిపై దాడి చేయడం సరైన చర్య కాదన్నారు. విద్యార్థుల నిరసనను ఆయుధాలతో అణచివేయాలని పోలీసులకు ఎవరు ఆదేశాలు ఇచ్చారని ఆమె ప్రశ్నించారు. పేపర్ లీక్‌ల కారణంగా బలవన్మరణానికి పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషీని ఈ దేశ మహిళలు అంగీకరించరని అన్నారు.

# రాష్ట్రంలో విస్తృతంగా వర్షాలు

- ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలో 5.8 సెం.మీ
- నేడు కూడా భారీ వర్ష సూచన
- యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్లకు సీఎస్ ఆదేశం

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, వికారాబాద్, కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీగా వానలు పడ్డాయి. రాష్ట్రంలో అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం హీరాపూర్‌లో 5.8 సెం.మీ కురిసింది. ఇదే జిల్లా తాంసి, తలమడుగు, ఇచ్చోడ, భోరజ్, మావల మండలాల్లో 4.2 సెం.మీకి పైగా నమోదైంది. వికారాబాద్ జిల్లా మోమిన్‌పేటలో 4 సెం.మీ; వరంగల్ జిల్లా చెన్నారావుపేటలో 3.8; కామారెడ్డి జిల్లా మొహమ్మద్‌నగర్ మండలం మొగ్దంపూర్‌లో 3.4 సెం.మీ కురిసింది. జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట తదితర జిల్లాల్లో భారీగా వానలు పడ్డాయి. కాగా సోమవారం రాత్రి మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో 8.4 సెం.మీ నమోదైంది. జీహెచ్ఎంసీ వ్యాప్తంగా కురిసిన వర్షాలకు పలుచోట్ల రోడ్లు జలమయమయ్యాయి. రహదారులపై వరద పొంగి పొర్లింది. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది.

### పది జిల్లాల్లో ఎల్లో ఎలర్ట్

ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ ప్రాంతాలపై ఏర్పడిన తీవ్ర వాయుగుండం బుధవారం నాటికి దక్షిణ ఝార్ఖండ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ- వాయవ్య దిశగా కదిలే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది. రుతుపవన ద్రోణి ఒకటి ఆగ్నేయ దిశగా ఈశాన్య బంగాళాఖాతం వరకు విస్తరించినట్లు పేర్కొంది. ఈ క్రమంలో రాష్ట్రంలో బుధవారం భారీవర్షాలు కురిసే అవకాశాలున్నాయి. పది జిల్లాలకు వాతావరణశాఖ 'పసుపు' రంగు హెచ్చరికలు జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో ఓ మోస్తరుగా కురుస్తాయంది. గురు, శుక్రవారాల్లో రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి జల్లులు పడే అవకాశం ఉంది.

### నేడు భారీ వర్ష సూచన ఉన్న జిల్లాలు

రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ప్రకటించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా వ్యవహరించి ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ఆయన కలెక్టర్లు, ఎస్పీలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. 'రాష్ట్రంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి. జిల్లా కలెక్టర్లు వివిధ శాఖలతో సమన్వయం చేసుకోవాలి. భద్రాచలం, ములుగు, నిర్మల్ జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచాం. హైదరాబాద్, ఇతర ప్రధాన కేంద్రాల్లో ఉన్న బృందాలను కూడా అవసరమైన ప్రాంతాలకు తరలిస్తాం. వ్యవసాయశాఖ రూపొందించిన ప్రత్యామ్నాయ పంటలసాగు ప్రణాళికలో భాగంగా జిల్లాల్లో విత్తన మేళాలు కొనసాగుతున్నాయి. పంటల విషయంలో ఏ సహాయం కావాలన్నా అందించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉంది' అని పేర్కొన్నారు.



# నిరుపేద కుటుంబానికి తోట సత్యం అండ

**రామడుగు, జూలై 28 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండల కేంద్రానికి చెందిన బుడగ జంగాల సామాజిక వర్గానికి చెందిన నూనె రజిత కుటుంబానికి అమెరికాలో నివసిస్తున్న తోట సత్యం ఆర్థిక చేయూత ప్రకటించారు. భర్త మృతి చెందడంతో కుటుంబ బాధ్యత మొత్తం రజితపై పడగా, ఆమెకు ముగ్గురు కుమార్తెలు, మతిస్థిమితం కోల్పోయిన ఒక కుమారుడు ఉండటంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ కుటుంబ పరిస్థితిని నాగి శేఖర్, సముద్రాల శ్రీనివాస్ తోట సత్యం దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి కుటుంబానికి అండగా నిలిచారు. కుటుంబానికి ప్రతి నెల 2వేల రూపాయల విలువైన కిరాణా సామగ్రిని అందజేస్తానని రాతపూర్వకంగా హామీ ఇచ్చారు. తోట సత్యం అందించిన ఈ సహాయాన్ని నాగి శేఖర్, సముద్రాల శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నూనె రజిత కుటుంబ సభ్యులు తమ క్లిష్ట సమయంలో అండగా నిలిచిన తోట సత్యంకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

- అర్హులైన వారు వెంటనే దరఖాస్తు చేసుకోండి
- ఎంపీడీవో వనపర్తి అద్వైత

**నర్సంపేట రూరల్, ఖానాపూర్, జూలై 28, ప్రజా తీర్పు ప్రతినిధి:**

ఖానాపూర్ మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా, తెలంగాణ ప్రభుత్వం ంటాదీవీమీ పోర్టల్ ద్వారా వివిధ సంక్షేమ పథకాల కింద అర్హులైన లబ్ధిదారుల నుండిఆన్‌లైన్దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.మన మండలంలోని అర్హులైన కులానికి చెందిన మైనార్టీ సోదరులు, సోదరీమణులు ప్రభుత్వం అందిస్తున్న మోటార్ ట్రక్/యూనిట్, ఈ-స్కూటర్, నెట్ వ్యాపార యూనిట్లు తదితర స్వయం ఉపాధి పథకాల కోసం ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని కోరుతున్నాము. అలాగే, వికలాంగులైన అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న బ్యాటరీ వీల్‌చైర్లు, ట్రైసైకిళ్లు, క్రచ్‌లు, లాప్‌టాప్‌లు కోసం దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. స్వయం ఉపాధి ఆకాంక్ష కలిగిన అర్హులైన లబ్ధిదారులు 31-07-2026 లోపు మీ సేవ కేంద్రం ద్వారా లేదా మీ ఉండే గ్రామంలోని అర్హులైన వార్డుల ద్వారా దరఖాస్తు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని కోరుతున్నాము. అర్హులైన అభ్యర్థులు ంటాదీవీమీ పోర్టల్ ద్వారా మీ సేవలో వెంటనే దరఖాస్తు చేసుకోవాలి. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సువర్ణావకాశాన్ని ప్రతి అర్హులైన లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాము.



## ప్రమాద ఘంటికలు మోగిస్తున్న లేపాక్షి హోటల్ భవనం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం జూలై 28 (ప్రజా తీర్పు)**

కొత్తగూడెం పట్టణంలోని రైతు బజార్ రోడ్డులో ఉన్న లేపాక్షి హోటల్ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పలువురు సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ బహుళ అంతస్తుల భవనానికి వెలుపలి గోడలపై పెద్దఎత్తున పగుళ్లు ఏర్పడగా, బాల్కనీలు దెబ్బతిని, గోడలు వాలిపోయినట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. దీంతో ఈ భవనం ఎప్పుడు కూలిపోతుందోననే ఆందోళన నెలకొంది. ప్రతిరోజూ ఈ ప్రాంతంలో భారీగా ప్రజలు, వ్యాపారులు, వాహనదారులు రాకపోకలు సాగిస్తుండటంతో ప్రమాదం జరిగితే భారీ ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శిథిలావస్థలో ఉన్న ఈ భవనం ఎప్పుడైనా కూలిపోయే పరిస్థితి ఉందని, వెంటనే అధికారులు స్పందించాలని వారు కోరుతున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, పట్టణ ప్రణాళిక విభాగం, సంబంధిత ఇంజినీరింగ్ నిపుణులు అత్యవసరంగా భవనాన్ని పరిశీలించి నిర్మాణ భద్రతపై సమగ్ర నివేదిక రూపొందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. భవనం ప్రమాదకర స్థితిలో ఉన్నట్లు తేలితే వెంటనే ఖాళీ చేయించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజల ప్రాణాల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించి లేపాక్షి హోటల్ భవనంపై స్పష్టత ఇచ్చి తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## పలు సిసి రోడ్లను ప్రారంభించిన బుధరావుపేట సర్పంచ్

**నర్సంపేట రూరల్, జూలై 28, ప్రజా తీర్పు ప్రతినిధి:**

వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం బుధరావుపేట లోమన అభిమాన నాయకుడు నర్సంపేట అభివృద్ధిప్రదాత ,శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారంతోబుధరావుపేట, రామలింగయ్య పల్లె 13 ,14 వార్డులలో ఐదు లక్షల తో సిసి రోడ్లుప్రారంభించిన బుధరావుపేట గ్రామ సర్పంచ్ పెసరు రాణి గోవర్ధన్ రెడ్డి .ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్ , అమ్మ ఆదర్శ కమిటీ చైర్మెన్ పరిటాల కృష్ణవేణి,రామారావు,బుధరావుపేట వర్డ్ మెంబర్స్ అబ్బిడి రమాదేవి, శ్రీనివాస్,ంఎ రఫియా బేగం యాకూబ్, ఎర్రబెల్లి హైమా, సీనియర్ నాయకులు రాగం వెంకన్న, పరిటాల నాగేశ్వరరావు,యూత్ నాయకులు ంఎ షరీఫ్, అక్రమ్, నజీర్, రాకేష్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# జెన్ జీల ఆలోచనతో ఓబిసిలు ముందుకు వెళ్లాలి

- కాక్రోచ్ ఆదర్శంగా పోరాటాలు చేయాలి.
- ఢిల్లీ కేంద్రంగానే ఓబీసీల ఉద్యమాలు సాగించాలి.
- ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నాలో ఓబీసీ జాతీయ నాయకుడు తాడూరు శ్రీమాన్ వెల్లడి

**న్యూఢిల్లీ, జూలై 28 (ప్రజాతీర్పు)**



చట్ట సభలలో ఓ బీసీలకు రిజర్వేషన్లు కేంద్రంలో ఓబీసీలకు మంత్రిత్వ శాఖ తప్పనిసరి చేయాలని సమయం ఆసన్నమైందని జాతీయ బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ వెల్లడించారు మంగళవారం ఓబిసి ఉద్యమంలో రెండో రోజు ఉద్యమ కార్యచరణలో భాగంగా భాగంగా ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య అధ్యక్షతన ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి వందలాదిమంది ఓ బి సి ఉద్యమకారులతో పాటు బీసీ మహిళలు తరలిరాగా బీసీ నినాదాలతో జంతర్ మంతర్ హోరెత్తించినట్లు తాడూరి శ్రీమన్నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ కేంద్రంగా రెండో రోజు కార్యచరణలో భాగంగా తాడూరి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ 60 శాతం ఉన్న ఓబీసీలకు రాజ్యాంగపరంగా దక్కవలసిన వాటా దక్కడం లేదని పేర్కొన్నారు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఓబీసీలకు ఇస్తామని తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత మోసపూరిత విధానాలతో బీసీలకు నష్టం చేస్తున్నారని ఆవేదన చెందారు అగ్రవర్ణ భావజాలం గల రాజకీయ పార్టీలకు ఓబీసీలు తాబేదారులుగా పని చేయాలని ఆలోచించుకోవడం సిగ్గుచేటని అన్నారు ఓబీసీ వర్గాలవారు ఓటు షేర్ ద్వారానే రాజ్యాధికారం సాధిస్తామని వెల్లడించారు దళితులను మరియు మైనార్టీలను కలుపుకొని బీసీ హక్కుల సాధనకై ఉద్యమ ప్రణాళిక రూపొందించేందుకు ఆర్ కృష్ణయ్య ముందు పడాలని తాడూరు శ్రీమన్నారాయణ సూచించారు. మంగళవారం జంతర్మంతర్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా నుండి 100 మంది బీసీ ఉద్యమకారులు పాల్గొని బీసీ చైతన్యం వెరిసెల నినాదాలు ఇస్తూ జంతర్ మంతర్ మారు మోగించారు వీరితో ఇతర ఉద్యమకారులు కోరస్ అందుకోవడంతో జంతర్మంతర్ బీసీల చైతన్యం ప్రపంచం ముందు చాటి చెప్పినట్లు అయిందని అన్నారు



## చింతల చెరువులో అక్రమ నిర్మాణాలు

**భద్రాద్రి కొత్తగూడెం) జిల్లా, చుంచుపల్లి మండలం జూలై 28 (ప్రజాతీర్పు)**



చుంచుపల్లి మండల పరిధిలోని 170 యాక్ట్ భూమిలో చింతలచెరువు సమీపంలో బహుళ అంతస్తుల నిర్మాణం కొనసాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువుకు సుమారు 100 మీటర్ల దూరంలో భూమిని లోతుగా తవ్వి నిర్మాణ పనులు చేపడుతున్నారని, దీనిపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టాలని వారు కోరుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం, 170 యాక్ట్ భూములు ప్రత్యేక రక్షణ నిబంధనల పరిధిలో ఉంటాయి. ఇటువంటి భూముల్లో భవన నిర్మాణాలు, వాణిజ్య సముదాయాలు, భారీ వ్యాపార కార్యకలాపాలు చేపట్టాలంటే చట్టబద్ధమైన అనుమతులు, సంబంధిత శాఖల ఆమోదాలు తప్పనిసరిగా ఉండాలని వారు పేర్కొంటున్నారు. చెరువు సమీపంలో భారీ నిర్మాణాలు చేపట్టడం వల్ల భూగర్భ జలాలు, చెరువు పరిరక్షణ, పర్యావరణంపై ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూమిని లోతుగా తవ్వడం వల్ల వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తే ప్రమాదం కూడా ఉందని చెబుతున్నారు. అనుమతులు లేకుండా,చట్ట నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతె సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేయడం, నిర్మాణ పనులను నిలిపివేయడం, చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ నిర్మాణానికి సంబంధించిన భూ రికార్డులు, అనుమతులు, చెరువు రక్షణ నిబంధనల అమలుపై రెవెన్యూ, నీటిపారుదల, పట్టణ ప్రణాళిక శాఖలు సంయుక్తంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## తల్లి జన్మనిస్తుంది రక్తదాత పునర్జన్మని ఇస్తాడు

### సామాజిక కార్యకర్త చింత సుదీర్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 28.**



జగిత్యాల మంగళవారం వాణి హాస్పిటల్ లో చాందిని అనే యువతీ కి గర్భసంచి ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా రక్తదాత కావాలని సామాజిక కార్యకర్త చింత సుదీర్ కి సమాచారం అందిన వెంటనే తమ తోటి డోనర్ అయినా నక్క మధు కు తెలియ జేయగానే ఏమాత్రం ఆలస్యశీ చేయకుండా నేరుగా భారతి రక్త నిది కి వచ్చి తన అమూల్యమయినా ఏబి పాజిటివ్ రక్తాన్ని దానం చేసి ఒక నిండు ప్రాణాన్ని కాపాడటానికి సహాయ పడినందుకు చింత సుదీర్ చాందిని కుటుంబ సభ్యుల తరపున బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తరపున వాణి హాస్పిటల్ యాజమాన్యం తరపున గోవిందుల జీవన్ అన్నకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## మిషన్ భగీరథ ఔట్ సోర్సింగ్ లైన్‌మెన్ ల డిమాండ్లు...

### జిల్లా యంత్రాంగం నిర్లక్ష్య వైఖరిపై ఆవేదన...

**కురవి జులై 28(ప్రజా తీర్పు విలేఖరి)**

మిషన్ భగీరథ లో మెయిల్ కంపెనీ ఏజెన్సీ ద్వారా విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులం.మా విధుల స్వభావాన్ని పరిశీలించి,మేము "లైన్‌మెన్"లమే అని ఏజెన్సీ యాజమాన్యం స్వయంగా అంగీకరించింది.అలాగే యస్ యస్ ఆర్ ప్రకారం రోజుకు 700/- రూపాయల చొప్పున నెలకు 21,000/-రూపాయల వేతనం వర్తిస్తుందని కూడా ఏజెన్సీ అధికారులు తెలిపారు.అయితే ఆ వేతనం నుండి క్రింది పేర్లతో భారీ మొత్తాలను మినహాయిస్తున్నట్లు చూపిస్తున్నారు.కంపెనీ పర్సంటేజ్ (13.61%) 2,900/-,మెడిక్లెయిమ్ -- 750/-,ఈ పి ఎఫ్ 1,400/-,జి టి ఎల్ టి 400/-,పి టి 250/-ఎఫ్ ఎస్ డి 1,575/-,ఈ ఎం డి 525/-,ఐ టి 425/- మొత్తంగా 8,225/-రూపాయలు వివిధ పేర్లతో మినహాయిస్తున్నట్లు చూపిస్తున్నారు.ఈ లెక్కల ప్రకారం మాకు 12,775/- రూపాయలు వేతనం అందించాల్సి ఉండగా,వాస్తవానికి ప్రతి నెల కేవలం 10,080/-మాత్రమే చెల్లిస్తున్నారు.మిగిలిన వేతనం ఏమైందో ఇప్పటివరకు స్పష్టమైన వివరణ ఇవ్వడం లేదు.అదేవిధంగా పై మినహాయింపు లలో ఈ పి ఎఫ్ తప్ప మిగిలిన చాలా అంశాలకు సంబంధించిన ఎటువంటి ప్రయోజనం మాకు అందడం లేదు.అదేవిధంగా మా ఉద్యోగ నియామక పత్రం (రూజూజూశీఱఅ్‌ఎవఅ్ రావవఅ), ఉద్యోగ గుర్తింపు కార్డు (×ఆ ఝుతీస),నెలవారీ పే స్లిప్‌లు (ూఎ వాశ్రీఱజూం) కూడా ఇవ్వడం లేదు.ఈ సమస్యలపై వివరణ కోరేందుకు మేము పలుమార్లు మిషన్ భగీరథ జిల్లా అధికారి మాణిక్యరావు ని సంప్రదించగా, "మిషన్ భగీరథ శాఖ" కు మీతో ఎటువంటి సంబందం లేదు. మీ సమస్యలన్నీ ఏజెన్సీ తోనే మాట్లాడుకోండి అని నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం తీవ్ర విచారకరం.డిజిటల్ గవర్నెన్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఫీల్డ్ వెరిఫికేషన్ సందర్భంగా కూడా మా సమస్యలను నాలుగు,ఐదు సార్లు వినతి పత్రాల ద్వారా అదనపు కలెక్టర్ పురుషోత్తం కి సమర్పించాము.అయినప్పటికీ మా వినతి పత్రాలను పరిగణనలోకి తీసుకోకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాము.అలాగే గత సోమవారం, జూలై 06 న ప్రజావాణిలో సమర్పించిన వినతి పత్రానికి కూడా ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేదా చర్యలు లేవు.ఇంకా గత నాలుగు రోజుల క్రితం శుక్రవారం జూలై 24 న జిల్లా గౌరవ కలెక్టర్ ఉమేజిస్ట్రేట్ ని స్వయంగా కలిసి మా సమస్యలను వినతిపత్రం ద్వారా వివరించినప్పటికీ,జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ స్థాయిలో కూడా ఎటువంటి స్పందన లేకపోవడం మమ్మల్ని తీవ్ర నిరాశకు గురిచేస్తోంది.కావున,మా సమస్యలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి,ఎస్ ఎస్ ఆర్ ప్రకారం న్యాయమైన వేతనం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని,చెల్లించని బకాయి వేతనాలను విడుదల చేయాలని,అలాగే ఉద్యోగ నియామక పత్రాలు,గుర్తింపు కార్డులు, పే స్లిప్‌లు అందజేసి అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల హక్కులను పరిరక్షించాలని జిల్లా యంత్రాంగాన్ని మరియు రాష్ట్ర ప్రభుత్వాన్ని మేము వినయ పూర్వకంగా కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింతకాయల అనిల్,జిల్లా ప్రధాన కార్యదర్శి శానం ఉపేందర్,సహాయ కార్యదర్శి షేక్ సైదులు, మిషన్ భగీరథ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూలై 28**



ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంటు సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్లకార్డుస్తో నిరసన వ్యక్తం చేస్తూ నాయకులు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా పార్లమెంటులో బిసి రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ దేశాన్ని అత్యధిక సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ఇప్పుడు అధికారంలో ఉన్న బిజెపి బీసీ బిల్లు ప్రవేశపెట్టడంలో పూర్తిగా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారు బీసీ రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంటులో ప్రాతినిధ్య వహిస్తున్న 36 రాజకీయ పార్టీల నుండి 32 రాజకీయ పార్టీలు బీసీ బిల్లుకు అనుకూలంగా ఉన్నాయి 11రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ బీసీ రిజర్వేషన్ బిల్లు బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో ఎందుకు ప్రవేశపెట్టడం లేదో బీసీ సమాజానికి చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం ఏ ఉద్యమం లేకుండానే దేశ జనాభాలో 10% కూడా లేని అగ్రకులాలకు ఈడబ్ల్యూఎస్ పేరుతో 10 శాతం రిజర్వేషన్ కల్పించిన బిజెపి ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్ బీసీల ప్రజాస్వామ్యక వాటా ఇవ్వకపోవడం అంటే ఇది బీసీలపై వివక్ష కుట్ర అని భావిస్తున్నాం దేశం సుస్థిరంగా ఉండాలంటే ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంతా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం లో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్ శాకపూర్ భీమ్సేన్ వేముల అశోక్ చంద్రగిరి చంద్రమౌళి అంకం సతీష్ , గగ్గూరి రాజన్న, మహమ్మద్ లతీఫ్ ,సీనియర్ న్యాయవాది కర్రే లచ్చన్న తదితరులు పాల్గొన్నారు

# అడ్డా కార్మికులకు ప్రత్యేక స్థలం, షెడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలి

- హెచ్ఎంఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూలై 28**



మంచిర్యాల పట్టణంలోని అడ్డా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హింద్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్ ) మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గారికి వినతిపత్రం సమర్పించినట్లు హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ తెలిపారు. మంచిర్యాల పట్టణంలో వందలాది మంది భవన నిర్మాణ కార్మికులు, దినసరి కూలీలు ప్రతిరోజూ ఓవర్ బ్రిడ్జి ప్రాంతం, ముక్రం చౌరస్తా వద్ద రోడ్లపై నిలబడి పనుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక అడ్డా స్థలం లేకపోవడంతో ఎండ, వర్షం, ట్రాఫిక్ రద్దీ మధ్య తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ వెంటనే అడ్డా కార్మికుల కోసం శాశ్వత ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని, ఆ స్థలంలో వర్షం, ఎండ నుంచి రక్షణ కల్పించే షెడ్లు నిర్మించాలని, స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం, మహిళలు--పురుషుల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు, కూర్చునేందుకు బెంచీలు వంటి కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ల అలాగే కార్మికులు మరియు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అడ్డా స్థలాన్ని అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేసి, కార్మికులు గౌరవప్రదమైన మరియు సురక్షితమైన వాతావరణంలో పనుల కోసం వేచి ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హెచ్ఎంఎస్ జిల్లా కమిటీ చేసిన ఈ డిమాండ్లను మేయర్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సానుకూలంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో .పత్తిపాటి సాయి కృష్ణ హెచ్ఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షఫీ హెచ్ఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు హెచ్ఎంఎస్ నాయకులు ఎండి హుస్సేన్. అగ్గు మహేష్ పల్లపు శ్రీనివాస్ పెద్దపల్లి సూరయ్య కొండు రాజు గుండ్ల లక్ష్మణ్ దున్నపోతుల రమేష్ ముదేపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు సరిపడా ఎరువులను అందించడంలో ప్రభుత్వం విఫలమైంది

### సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గాల మండల ప్రతినిధి జూలై) 28**

గార్ల: స్థానిక మండల కేంద్రంలోవ్యవసాయ శాఖ కార్యాలయఆవరణలో మంగళవారం ధర్నా నిర్వహించి అనంతరం మండల వ్యవసాయ అధికారికి మెమొరాండం అందజేశారు ఈ సందర్భంగా కామ్రే డ్ కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూవర్షాకాలం ప్రారంభమై నెల రోజుల పైగా కావస్తున్న రైతులకు సరిపడా ఎరువులను అందించడంలో ప్రభుత్వం విఫలమైందని సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చొరవ చేసి ఎరువుల ధరలను తగ్గించి రైతులను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. దేశానికి రైతే వెన్నెముకగా పేరొందినటువంటి భారతదేశంలో రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు ఘోర విఫలం చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి సరసమైన ధరలకు ఎరువులను అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సమితి సభ్యులు భూక్య హరినాయక్, మెదరమెట్ల గిరిప్రసాద్, లావుడియా భీముడు, బాదం రాజేష్,రవి తదితరులు పాల్గొన్నారు.



## సిద్ధి అంజమ్మకు న్యాయం చేయడంలో నిర్లక్ష్యం వహించిన జిల్లా ఉన్నతాధికారులను కఠినంగా శిక్షించాలి!

### బాధిత విద్యార్థికి మద్దతుగా నిలిచిన బీసీ సంఘాలు!

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూలై 28**

మంచిర్యాల జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా అనేక బాధలు పడిన విద్యార్థిని సిద్ధి అంజమ్మకు ఎట్టకేలకు న్యాయం దక్కిందని బీసీ సంఘాల నాయకులు హర్షం వ్యక్తపరిచారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పూలే భవన్లో బాధిత విద్యార్థిని తో కలిసి వారు సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది జూన్ నెలలో జరిగిన టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలకు దండేపల్లి మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని సిద్ధి అంజమ్మ హాజరైనప్పటికీ, గైర్హాజరయిందని పేర్కొంటూ ఆ అమ్మాయిని పరీక్షలో ఫెయిల్ చేశారని వారు తెలిపారు. నేను పరీక్షకు హాజరయ్యాను, నేను రాసిన జవాబు పత్రం ఏమైందో తేల్చాలంటూ ఆమె ఉన్నతాధికారులను కలిసి మొరపెట్టుకున్నా ఎవరూ ఆమె గోడు వినలేదని వారు తెలిపారు. న్యాయం కోసం ఆశ వదలకుండా పోరాడిన ఆ యువతి రామగుండం పోలీస్ కమిషనర్ కి ఫిర్యాదు చేసింది. ఆ పిదప రాష్ట్ర రాజధానికి చేరి, రాష్ట్ర పరీక్షల విభాగం సంచాలకులను కలిసి ఫిర్యాదు చేయడంతో అసలు నిజం తేలిందని వారు తెలిపారు. సిద్ధి అంజమ్మ పరీక్ష రాసింది నిజమేనని తేలడంతో.. సదరు జవాబు పత్రాన్ని సంపాదించిన ఉన్నతాధికారులు సదరు పేపరును దిద్ది ఉత్తీర్ణత మార్కులు వేసి, అంజమ్మ ఉత్తీర్ణురాలైనట్టుగా ప్రకటించారని వారు పేర్కొన్నారు. విద్యార్థి సంఘ నాయకులు, పాత్రికేయ మిత్రులు మానవత్వంతో అండగా నిలిచిన కారణంగానే సిద్ధి అంజమ్మ పోరాటం చేయగలిగిందని వారు తెలిపారు. ఎంతమంది పేద విద్యార్థులు తమ నిర్లక్ష్య ధోరణికి బాధితులవుతున్నారో జిల్లా ఉన్నతాధికారులు ఆలోచించుకోవాలని వారు తెలిపారు. తప్పుడు సమాచారం ఇచ్చిందని విద్యార్థిని తల్లి పైననే జిల్లా విద్యాశాఖ అధికారి పోలీసు కేసు బనాయించడం హేయమైన చర్య అని వారు పేర్కొన్నారు. పేద విద్యార్థుల తల్లితండ్రులు అందిస్తున్న పైసల తోటే తమకు జీవితపురాళ్లు దక్కుతున్నాయని ఉన్నతాధికారులు గుర్తించాలని వారు తెలిపారు. పేద బిడ్డల విద్యా హక్కులను నిలబెట్టడమే అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ప్రథమ లక్ష్యమన్న సత్యాన్ని అందరూ గుర్తించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ మేధావుల ఫోరం జిల్లా కోఆర్డినేటర్ శ్రీరామోజు కొండయ్య, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం, బాధిత విద్యార్థిని సిద్ధి అంజమ్మ, ఆమె తల్లి పాల్గొన్నారు.

## దళితుల అసైన్డ్ భూముల స్వాధీనం కోసం చర్యలు తీసుకోవాలి

### కరీంనగర్ కలెక్టర్‌కు NHRC ఆదేశాలు – నాలుగు వారాల్లో చర్యల నివేదిక సమర్పించాలని సూచన

**కరీంనగర్ - జూలై 28 ( ప్రజా తీర్పు )**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 574లో పేద ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించిన దాదాపు 15 ఎకరాలకు పైగా అసైన్డ్ భూమిని 'జ్యోతిష్మతి విద్యాసంస్థలు' (శాలిని ఎడ్యుకేషనల్ ట్రస్ట్) అధినేత జె. సాగర్ రావు చట్టవిరుద్ధంగా ఆక్రమించుకున్నారని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ఆరోపించారు. ఈ భూముల ఆక్రమణలు, అనధికార నిర్మాణాలపై 2007లోనే అప్పటి తహసీల్దార్ నుంచి హైకోర్టు వరకు భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు వెలువడినప్పటికీ, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటివరకు వాటిని స్వాధీనం చేసుకోలేకపోయారని ఆయన తెలిపారు. ఈ అంశంపై బండారి శేఖర్ 2025 డిసెంబర్ 8న జాతీయ మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయించి సమగ్ర ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును విచారించిన కమిషన్, ఆ ఫిర్యాదు ప్రతిని కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు పంపించి భూ ఆక్రమణ వ్యవహారంపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా, చేపట్టిన చర్యలపై యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ను ఆంగ్లంలో సిద్ధం చేసి నాలుగు వారాల్లోగా జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు సమర్పించాలని తెలంగాణ అధికారులను ఆదేశించింది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆదేశాలను వెంటనే అమలు చేసి, ఆక్రమణలో ఉన్న దళితుల అసైన్డ్ భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని అసలు లబ్ధిదారులకు న్యాయం చేయాలని, అలాగే కమిషన్‌కు సమగ్ర నివేదిక పంపాలని జిల్లా యంత్రాంగాన్ని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్ చేశారు.



## ఎమ్మార్పీఎస్ గౌర అధ్యక్షులు ధర్మేందర్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

**వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్ జులై 28**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన గద్దల ధర్మేందర్ బెల్లంపల్లి ఎమ్మార్పీఎస్ గౌర అధ్యక్షులు గా నియమితులైన సందర్భంగా బెల్లంపల్లి బిఆర్ఎస్ క్యాంప్ ఆఫీసులో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య శాలువతో సన్మానం చేయడం జరిగినది



## జిల్లా బట్రాజు సంఘం మహిళ అధ్యక్షురాలు అధ్వర్యంలో ఘనంగా గోరంటకు ప్రోగ్రామ్

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూలై 28**

మంచిర్యాల జిల్లా బట్రాజు సంఘం మహిళ అధ్యక్షురాలు రుద్రమదేవి అధ్యక్షతన గోరింటాకు ప్రోగ్రాం ఘనంగా జరిగినది , ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు అధ్యక్షురాలు రుద్రమదేవి ఉపాధ్యక్షురాలు స్వరూప రాణి ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ మరియు వనజ, భాగ్యలక్ష్మి, కరుణ శ్రీ, శైలజ, సంధ్య, హరిత, వెంకటరమణి, పద్మజా, పద్మ, పద్మ, తదితరులు పాల్గొనడం జరిగింది.

## సమాజ సేవకు అంతర్జాతీయ గౌరవం

### అమెరికా యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ నుండి కేశెట్టి సంతోష్ కుమార్‌కు గౌరవ డాక్టరేట్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 28**



మంచిర్యాల జిల్లా తాండూరు మండల కేంద్రానికి చెందిన యువకుడు సమాజ సేవను జీవిత ధ్యేయంగా ఎంచుకొని గత మూడు దశాబ్దాలుగా నిరంతరం ప్రజలకు అంకిత భావంతో సేవలందిస్తున్న అభినవ కల్చరల్ సోషల్ స్పోర్ట్స్ ఎడ్యుకేషనల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కేశెట్టి సంతోష్ కుమార్ (అభినవ) కి అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవం లభించింది.అమెరికాకు చెందిన యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ (ఖూాఖ) ఫర్ లీడర్షిప్ అండ్ ఎక్సలెన్స్ వారు డాక్టర్ అఫ్ సోషల్ సర్వీస్ (హానరరీ డాక్టరేట్ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేయాలని అధికారికంగా 17 జూలై 2026 తేదీన ప్రతిపాదన (మెమోరాండం ఱ ప్రపోసల్ ఫర్ కాన్ఫర్మెంట్ అఫ్ హానరరీ డాక్టరేట్ అవార్డు పంపించారు.ఈ ప్రతిపాదనను యూనివర్సిటీ అధికారిక నామినేషన్ సభ్యురాలు డాక్టర్ అభినయ వాసవి (ఱతీ. అభినయ వాసవి ), అథారిజడ్ నామినేషన్ మెంబర్ , ఉవు యూ,ఎ, యూ,వారి ద్వారా పంపించారు. యూనివర్సిటీ విడుదల చేసిన లేఖ ప్రకారం, 2026 ఆగస్టు 29న పుదుచ్చేరి (పొండిచెర్రి ) లో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్ ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. .గత 30 సంవత్సరాలుగా శ్రీ కేశెట్టి సంతోష్ కుమార్ సమాజ సేవలో చేసిన విశేష కృషి, రక్తదాన శిబిరాలు, పేదలకు సహాయ కార్యక్రమాలు, విద్యార్థులకు ప్రోత్సాహం, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి, యువతలో సేవా స్ఫూర్తిని పెంపొందించడం, సామాజిక చైతన్య కార్యక్రమాలు, మానవతా సేవలను గుర్తించి ఈ గౌరవ డాక్టరేట్‌కు ఎంపిక చేసినట్లు యూనివర్సిటీ తన ప్రతిపాదనలో పేర్కొంది. కష్టాలు... కన్నీళ్లు... ఎక్కడో...మా చేతులు అక్కడే..అనే నినాదాన్ని జీవితమంతా ఆచరణలో చూపిస్తూ, వేలాది మందికి అండగా నిలిచిన సేవామూర్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా పలువురు,ప్రజాప్రతినిధులుసామాజిక సేవకులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అభిమానులు కేశెట్టి సంతోష్ కుమార్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఈ గౌరవం తెలంగాణకే గర్వకారణమని పేర్కొన్నారు.

# జమ్మికుంట మున్సిపాలిటీకి 'దిలీప్ ప్రశాంత్' మార్క్ సేవలు!

- స్వయంగా సర్ ఫారాలు పూర్తి చేసిన మున్సిపల్ చైర్మన్.
- ఇంటింటి సర్వేలో లబ్ధిదారులకు అండగా నిలిచిన ప్రజాప్రతినిధి.
- సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి.
- చైర్మన్ సేవా దృక్పథంపై పట్టణ ప్రజల హర్షం.

**జమ్మికుంట, జులై 28 (ప్రజాతీర్పు)**



స్థానిక ప్రజాప్రతినిధి అంటే కేవలం అధికారులకు ఆదేశాలు ఇవ్వడమే కాదు, క్షేత్రస్థాయిలో ప్రజల కష్టాలను గుర్తించి స్వయంగా రంగంలోకి దిగడమే నిజమైన నాయకత్వ లక్షణమని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు దిలీప్ ప్రశాంత్ మరోసారి నిరూపించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ప్రశాంత్ కుమార్ 23వ వార్డు సంబంధించిన కొంతమంది వ్యక్తులు ప్రస్తుతం అందుబాటులో లేకుండా విదేశాలలో ఉండడంతో వారి ఫారంలను తానే స్వయంగా నింపి వారికి బాసటగా నిలిచారు.పట్టణంలో నిర్వహిస్తున్న సర్/దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన చూపిన ప్రత్యేక శ్రద్ధ, సేవా దృక్పథం స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంటోంది.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, స్థానిక సర్వేలకు సంబంధించిన ఫారాలు పూర్తి చేయడంలో నిరక్షరాస్యులు, వయోవృద్ధులు పడుతున్న ఇబ్బందులను గమనించిన చైర్మన్ మొలుగు దిలీప్ ప్రశాంత్, తనే స్వయంగా ముందుండి ఆ ప్రక్రియను పూర్తి చేశారు. నింపడం తెలియక అయోమయానికి గురవుతున్న సామాన్యుల దగ్గరకు వెళ్ళి, వివరాలు అడిగి తెలుసుకుంటూ వారి దరఖాస్తు ఫారాలను స్వహస్తాలతో పూర్తి చేసి ఇచ్చారు.అంతేకాకుండా, వివిధ కారణాల వల్ల అందుబాటులో లేని కుటుంబాల వివరాలను సేకరించడంలో ప్రత్యేక చొరవ చూపారు. ఏ ఒక్క అర్హుడు కూడా సమాచారం లేకనో, సరైన అవగాహన లేకనో పథకాలకు దూరమవ్వకూడదనే ఉద్దేశంతో 'అన్ని తానై' అధికారులతో కలిసి దరఖాస్తు ప్రక్రియ వేగవంతంగా జరిగేలా పర్యవేక్షించారు. మున్సిపల్ పీఠంపై ఉన్నప్పటికీ, ఎటువంటి అహంభావం లేకుండా సాధారణ పౌరునిలా ప్రజల మధ్య, కార్యాలయంలో కూర్చొని ఫారాలు నింపుతున్న ఆయన చిత్రాలు ప్రస్తుతం స్థానికంగా విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ... "ప్రజలకు సేవ చేయడానికే మనకు ఈ పదవి లభించింది. ఏ ఒక్క పేదవాడు సాంకేతిక కారణాల వల్ల లేదా దరఖాస్తులు నింపడం రాక ప్రభుత్వ ఫలాలకు దూరం కాకూడదనేదే మన ముఖ్య ఉద్దేశం. ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాం" అని అలాగే సర్ ఫారంలు తొందరగా పూర్తి చేసి బి ఎల్ ఓ లకు అందజేయాలని పేర్కొన్నారు. నాయకుడంటే ప్రజల మధ్య ఉండేవాడని నిరూపించిన చైర్మన్ దిలీప్ ప్రశాంత్‌ను స్థానిక ప్రజలు, పట్టణ ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు.



## నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.

**హైదరాబాద్ / నర్సంపేట : 28 జులై (ప్రజా తీర్పు రిపోర్టర్ వెంకట్ )**

నర్సంపేట బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గుండెపోటుతో అస్వస్థతకు గురై హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆసుపత్రికి వెళ్లి పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజా జీవితంలోకి తిరిగి రావాలని వారు ఆకాంక్షించారు. రాజకీయాలకు అతీతంగా మానవీయ దృక్పథంతో పరామర్శించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ పరామర్శ కార్యక్రమం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారగా, పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని అభిమానులు, కార్యకర్తలు ప్రార్థనలు చేస్తున్నారు.



## ప్రతి ఓటూ విలువైందే అర్హులెవరూ నష్టపోకుండా చూడాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**( వకుళారణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జిల్లా 28**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కరీంనగర్ నార్త్ జోన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఎస్ఐఆర్' ప్రవాస్ అభియాన్' (ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ) కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు జాబితా సవరణ అత్యంత కీలకమన్నారు. స్వచ్ఛమైన ఓటరు జాబితా ద్వారానే బలమైన ప్రజాస్వామ్యం సాధ్యపడుతుందని తెలిపారు. బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన వారి ఓటు నమోదు అయ్యేలా చూడాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ఎస్ఐఆర్ పూర్తయ్యేవరకు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ, ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతున్న తరుణంలో బీఎల్ఏ-2లు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు ప్రతి బూత్ స్థాయిలో సమీక్షలు నిర్వహించి,. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా సంప్రదించి అవసరమైన సమాచారం అందించాలని తెలిపారు.ఓటరు జాబితా ప్రక్షాళనకు గడువు చాలా తక్కువగా ఉన్నందున, ప్రతి కార్యకర్త దీనిని కేవలం పార్టీ కార్యక్రమంగా కాకుండా ఒక పవిత్రమైన ప్రజాసేవగా భావించి అంకితభావంతో పని చేయాలని సూచించారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదలైన తర్వాత కూడా జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్ల వివరాలను తక్షణమే ఫారం-6 ద్వారా నమోదు చేయించాలని, స్వయంగా అందుబాటులో లేని ఓటర్లు ఆన్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునేలా కార్యకర్తలు తగిన చొరవ తీసుకోవాలన్నారు.. ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించడం ద్వారా ఏ ఒక్కరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా చూడాలని,ఓటరు జాబితా పూర్తిగా పారదర్శకంగా, ఎటువంటి తప్పులు లేకుండా ఉండేలా ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకోవాలన్నారు. మేయర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణపై ప్రజలకు, ఓటర్లకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికి ఓటరు జాబితా ఫైనల్ డ్రాఫ్ట్ వచ్చేవరకు అర్హులైన ప్రతి ఒక్క ఓటు నమోదు కోసం బిజెపి శ్రేణులు కృషి చేయాలన్నారు. ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పరివార్ క్షేత్రాలతో విశ్వహిందూ పరిషత్ బాధ్యులు కోమళ్ల రాజేందర్ రెడ్డి, ప్రాంత సేవ ప్రముఖ్‌తోట రాజేందర్, విహెచ్ పి జిల్లా సహా కార్యదర్శి రాగి సత్యనారాయణ నగర కార్యదర్శి లను కలిశారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ కార్పొరేటర్లు బండారి వేణు సోమిడి వేణు కో ఆప్షన్ మెంబెర్ చిగిరి వెంకటమ్మ, సాదినేని మునీందర్ చిగురు రవీంద్ర నార్త్ జోన్ అధ్యక్షులు పాదం శివరాజ్ మీడియా కన్వీనర్ కటకం లోకేష్ అడిచర్ల రాజు బోయిని శ్రీనివాస్ గిన్నె శ్రీనివాస్ జక్కుల నిఖిల్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ పాత్ ల ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

### ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ జూలై 28)**

అంబేద్కర్ స్టేడియం మార్గంలో రోడ్డును ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కరీంనగర్ ట్రాఫిక్ ఏసీపీ బి యాదగిరి స్వామికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అఖిల భారత యువజన సమైక్య జిల్లా కార్యదర్శి బ్రాహ్మణ పెల్లి యుగంధర్ మాట్లాడుతూ అంబేద్కర్ స్టేడియం పరిసర ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారస్తులు హోటల్లు, సోడా బండ్లు, తినుబండారాలు, పండ్ల వాహనాలు తదితరులు రోడ్లను, ఫుట్ పాత్ ను ఆక్రమించి వ్యాపారం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. దానికి తోడు ఇదే ప్రాంతంలో రెండు వైన్సులు, రెండు బార్లు ఎలాంటి పార్కింగ్ ప్లేసులు లేకుండా నడుపుతున్నారు. నిత్యం ఇక్కడికి వచ్చి మద్యం తాగే మందు బాబులు గంటల తరబడి కార్లు, ఆటోలు, మోటార్ సైకిళ్ళు ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా పార్కింగ్ చేస్తూ ప్రజలను ఇబ్బందులు గురిచేస్తున్నారని ఆరోపించారు. నిత్యం వేలాదిమంది అంబేద్కర్ స్టేడియం కు వస్తూ వెళ్తూ ఉంటారు అదే సందర్భంలో నగరంలోని చాలామంది వృద్ధులు మహిళలు పిల్లలు వాకింగ్, క్రీడల కోసం వస్తూ వెళ్తూ ఉంటారు కాబట్టి అనేకమైన ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయనీ అందోలన వ్యక్తం చేశారు.రోడ్ల పైనే వ్యాపారాలు, పార్కింగ్ చేయడం వల్ల స్కూళ్లకు కాలేజీలకు వెళ్లే ఆడపిల్లలకు,మహిళలకు, వృద్ధులకు నిత్య అవసరాల నిమిత్తం వచ్చి వెళ్లే ప్రజలకు తీవ్రమైన సమస్యలు ఎదురై ఆ రోడ్డుకు రావాలంటేనే భయపడే పరిస్థితి ఎదురవుతోందని అన్నారు. రోడ్లపై ఇరువైపులా పార్కింగ్, వ్యాపారం చేసుకునే వారిపై కఠినమైన చర్యలు తీసుకొని నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుని ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమైక్య కరీంనగర్ జిల్లా సమితి పక్షాన విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని యుగంధర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కసిబోజుల సంతోష్ చారి , జిల్లా సహాయ కార్యదర్శి కాల్వ శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు చంచల మురళి, కోశాధికారి పెనమల్ల ఉదయ్ భాస్కర్ పాల్గొన్నారు.



## మంచిర్యాల : ఆషాఢమాస బోనాల జాతరలో పాల్గొన్న మేయర్ దర్ని మదూకర్ :

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల) జూలై 28**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56 వ డివిజన్ హమాలీ వాడ నల్ల పోచమ్మ దేవాలయంలో ఆషాఢమాస బోనాల జాతరను ఘనంగా వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీ దర్ని మధుకర్ ,డిప్యూటీ మేయర్ శ్రీమతి సల్ల రమ్య మహేష్ తో కలిసి హాజరయ్యారు. బోనాల జాతరలో పాల్గొన్న మేయర్. అమ్మవారి దర్శనం చేసుకొని వేద పండితుల ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, మంచిర్యాల పట్టణం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని మేయర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు స్థానిక కార్పొరేటర్ నల్ల శంకర్ ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సల్ల మహేష్ ,జోగిని నిషా క్రాంతి ,స్థానిక కాంగ్రెస్ నాయకులు,కళాకారులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సకలజనుల సంక్షేమే లక్ష్యంగా కొండగట్టు గిరి ప్రదక్షిణ

- నరసింహ, శివ రూపాల సమ్మేళనం కొండగట్టు అంజన్న
- నారాయణపూర్ రిజర్వాయర్ ముంపు గ్రామాలకు పూర్తి పరిహారం ఇస్తాం
- ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూలై 28**



రేపు కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం, ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామి గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ , అట్లూరి లక్ష్మణ్ కుమార్ ఇతర ముఖ్య నేతలు పాల్గొంటారని సకల జనుల సంక్షేమం కోసం చేస్తున్న ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా భక్తులందరూ పాల్గొనాలని చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో సత్యం మాట్లాడుతూ ఆధ్యాత్మిక క్షేత్రంతో పాటు పచ్చని ప్రకృతి కొండగట్టు ప్రత్యేకత అన్నారు. రాష్ట్రంలో ప్రజలు బాగుండాలి, వర్షాలు సమృద్ధిగా కురవాలి రైతులందరూ సుభిక్షంగా ఉండాలని రేపు గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తర ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు.ఇది కేవలం ఒక పార్టీ, వర్గశీ, మతానికో సంబంధించిన కార్యక్రమం కాదని అన్నారు. ముఖ్యంగా ఎల్ నీనో ప్రభావంతో రైతుల ఇబ్బందులు తొలిగిపోవాలని, సకలజనుల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమంగా పేర్కొన్నారు. కొండగట్టు అంజన్న దర్శనానికి తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర చత్తీస్గడ్ రాష్ట్రాలను ఎంతోమంది భక్తులు దర్శనానికి వస్తారని తెలిపారు. అటు నరసింహమూర్తి ఇటు శివుని రెండు రూపాల కలయికతో దేశంలో ఎక్కడా లేనివిధంగా కొండగట్టు ఆంజనేయ స్వామి ప్రతిరూపం ఉంటుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని అనేక దేవాలయాలలో అభివృద్ధి కొనసాగుతుందని సత్యం వివరించారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వరాలయం, బాసర, కాళేశ్వరం, ధర్మపురి కొండగట్టు ఆలయాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.బుధవారం ఉదయం 5 గంటలకు ప్రారంభం కానున్న ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో భాగంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఒక భరోసా ఇవ్వాలని కొండగట్టు ఆంజనేయస్వామి గిరి ప్రదక్షిణ ప్రాముఖ్యత అందరికీ తెలియాలనీ, ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలనే ఒక మంచి ఉద్దేశంతో ఈ ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగిందనివివరించారు. దైవాశీశపరమైన ఈ కార్యక్రమాన్ని రాజకీయాలకు దూరంగా కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమంగా మాత్రమే చూడాలని సత్యం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా భక్తులందరూ భాగస్వాములు కావాలని వేడుకున్నారు. నారాయణ పూర్ రిజర్వాయర్ పనులు 90% పూర్తయ్యాయని కొంతమంది ఆ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపాలని ప్రయత్నించారని ఆయన ఆరోపించారు.ప్రాజెక్టు పూర్తి అయితే కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యేకు పేరు వస్తుందని కొంతమంది ఉద్దేశపూర్వకంగా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని సత్యం ధ్వజమెత్తారు. నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించాలని అసెంబ్లీలో పలుమార్లు విన్నవించడం జరిగిందని అన్నారు. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఎన్ని ఇండ్లు ముంపునకు గురయ్యే అవకాశం ఉంటే అన్ని ఇండ్లకు పరిహారం అందిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వం సెలెక్ట్ చేసిన 40 ఇండ్లకు ఆ ప్రభుత్వం ఒక్క రూపాయి పరిహారం ఇవ్వలేదని తామే వారికి పరిహారం ఇప్పించి నట్టు తెలిపారు.ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని తీసుకువచ్చి ఈ ప్రాజెక్టు, నిర్వాసితుల పరిహారం గురించి వివరించినట్టు తెలిపారు. విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ చొప్పదండి సహకార పరపతి చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి నాయకులు గంగన్న కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంథని సీహెచ్‌సీలో 24 గంటల ప్రసూతి, చిన్నారుల వైద్య సేవలు

- ముగ్గురు స్పెషలిస్ట్ వైద్యుల నియామకం
- ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందుబాటులోకి

**(దుర్గం నగేష్ ప్రజాతీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 28:**



మంథని సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)లో ఇకపై 24 గంటల పాటు ప్రసూతి, చిన్నపిల్లల వైద్య సేవలు నిరంతరాయంగా అందుబాటులో ఉండనున్నాయి. గౌరవ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో ఇటీవల చేపట్టిన వైద్యుల నియామకాలలో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథని సీహెచ్‌సీకి ముగ్గురు స్పెషలిస్ట్ వైద్యులను నియమించారు. ఈ విషయాన్ని పెద్దపల్లి జిల్లా ఆసుపత్రుల సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియమితులైన వైద్యుల్లో డా. మామిడిపల్లి స్రవంతి గైనకాలజిస్ట్‌గా, డా. గుంట మౌనిక అనస్తీషియా స్పెషలిస్ట్‌గా, డా. నరేష్ పీడియాట్రిషన్‌గా బాధ్యతలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ నియామకాలతో మంథని సీహెచ్‌సీలో ప్రసూతి సేవలు, నవజాత శిశువులు మరియు చిన్నారులకు అవసరమైన వైద్య సేవలు ఎటువంటి అంతరాయం లేకుండా 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మంథని నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో లభిస్తున్న నాణ్యమైన ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డా. కె. శ్రీధర్ విజ్ఞప్తి చేశారు.

## పెద్ది ఆరోగ్యంపై కీలక అప్‌డేట్.

**28 జులై (ప్రజా తీర్పు న్యూస్ రిపోర్టర్ వెంకట్ ):**

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై సికింద్రాబాద్ యశోద ఆస్పత్రి వైద్యులు ఇవాళ సాయంత్రం హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. సుదర్శన్ రెడ్డి శ్వాసక్రియ సమస్యతో ఆస్పత్రిలో చేరగా, కార్డియాక్ అరెస్ట్ సమయంలో మెదడుకు సరిపడా ఆక్సిజన్ అందకపోవడంతో మెదడు తీవ్రంగా దెబ్బతిన్నట్లు వైద్యులు వెల్లడించారు. ప్రస్తుతం ఆయన వెంటిలేటర్ సహాయంతో చికిత్స పొందుతున్నారని, ఆయన నుంచి ఎలాంటి స్పందన రావడం లేదన్నారు. అంతర్జాతీయ వైద్య మార్గదర్శకాల ప్రకారం 72 గంటల పాటు న్యూరోలాజికల్ రీ-అసెస్‌మెంట్ నిర్వహించిన తర్వాతే ఆయన కోలుకునే అవకాశాలు ఉన్నాయో, తదుపరి ఆరోగ్య స్థితిపై స్పష్టత వస్తుందని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.



## పారదర్శక ఓటరు జాబితా కోసమే ఎస్ఐఆర్ - బీజేపీ

### రాహుల్ గాంధీ రాజకీయాలపై బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు విమర్శలు

**కరీంనగర్, జూలై 28 - ప్రజా తీర్పు**

కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించడానికేనని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. కొడిమ్యాల మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఎస్ఐఆర్ ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి బూత్‌లో ఓటర్ల జాబితా ప్రక్షాళన ప్రక్రియ సజావుగా జరిగేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. మరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, నకిలీ ఓటర్ల పేర్లను తొలగించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ అధినేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై ఆయన విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలపై నిరాధార ఆరోపణలు చేస్తూ దేశంలో రాజకీయ అస్థిరత సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అలాంటి ప్రయత్నాలు ఫలించవని అన్నారు. ఇటీవల కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ చేపట్టిన ఆందోళనలు రాజకీయ ఉనికి కోసం చేసినవేనని విమర్శించారు. ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌ను తిరస్కరించారని, రాజకీయ ప్రయోజనాల కోసం అనవసర వివాదాలు సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. ప్రశాంతంగా ఉన్న కరీంనగర్‌లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను సహించబోమని బోయినపల్లి ప్రవీణ్ రావు హెచ్చరించారు.

# దొడ్డి కొమురయ్య సినిమా పేరుతో వసూళ్లు.. రాష్ట్రవ్యాప్తంగా విచారణ జరపాలని యాదవ సంఘాల డిమాండ్

**ప్రజాతీర్పు జూలై 29**

దొడ్డి కొమురయ్య జీవిత చరిత్ర ఆధారంగా సినిమా నిర్మిస్తున్నామని చెబుతూ, సహ నిర్మాతల పేరుతో ఒక్కొక్కరి వద్ద ?10 వేల చొప్పున గత రెండు సంవత్సరాలుగా డబ్బులు వసూలు చేస్తున్నారని తెలంగాణ యాదవ సంఘాలు ఆరోపించాయి. సినిమా నిర్మాణంలో ఎలాంటి పురోగతి లేకపోయినా వసూళ్లు మాత్రం కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశాయి. యాదవ సంఘాల కథనం ప్రకారం, సేనాపతి అనే వ్యక్తి దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రను సినిమాగా తెరకెక్కిస్తానని చెప్పి రాష్ట్రవ్యాప్తంగా యాదవ సామాజిక వర్గానికి చెందిన పలువురి నుంచి నిధులు సేకరించాడని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి ఒక్కో జిల్లాకు సుమారు ?3 లక్షల చొప్పున వసూలు చేస్తున్నారని, అయినప్పటికీ సినిమా నిర్మాణానికి సంబంధించిన స్పష్టమైన పురోగతి కనిపించడం లేదని తెలిపారు. కొంతమంది తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తులను ముందుకు తీసుకొచ్చి, "మేము కూడా డబ్బులు ఇచ్చాం" అంటూ ఇతరులను నమ్మించి మరింత మంది నుంచి డబ్బులు వసూలు చేశారని, తాము మోసపోయామని కొందరు బాధితులు ప్రజా తీర్పు విలేఖరి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.



సినిమా నిర్మాణం ప్రారంభం కాకపోవడంతో తాము ఇచ్చిన డబ్బుల పరిస్థితి ఏమిటో తెలియక తీవ్ర ఆందోళన చెందుతున్నామని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే ఇలాంటి ఫిర్యాదులు, వివాదాలు వెలుగులోకి వస్తున్నాయని, మరి ఇతర జిల్లాల్లో ఎంతమంది బాధితులు ఉన్నారో అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయని యాదవ సంఘాల నాయకులు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పూర్తి స్థాయి విచారణ నిర్వహించి, డబ్బులు ఇచ్చిన వారి వివరాలను సేకరించాలని వారు డిమాండ్ చేశారు. దొడ్డి కొమురయ్య వంటి తెలంగాణ పోరాట యోధుడి జీవితాన్ని సినిమాగా తీయడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, సినిమా నిర్మించి ప్రజల ముందుకు తీసుకొచ్చిన తర్వాత అవసరమైన ఖర్చుల కోసం సహకారం కోరినా తమకు అభ్యంతరం ఉండదని యాదవ సంఘాలు స్పష్టం చేశాయి. అయితే సినిమా నిర్మాణం పేరుతో మాత్రమే డబ్బులు వసూలు చేస్తూ కాలయాపన చేయడం సమంజసం కాదని విమర్శించాయి. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి, అక్రమ వసూళ్లు జరిగినట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై ఆయా జిల్లాల్లో క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని యాదవ సంఘాలు, ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని మరియు పోలీసు అధికారులను కోరాయి.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన

**వి వెంకటేష్ ప్రజాతీర్పు**

**మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్ జులై 28**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా ప్రధాన రహదారిపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన తెలిపిన బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు అమలుకాని మోసపూరిత హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన గడ్డం వినోద్ నేటికీ సుమారు 31 నెలలు గడిచినప్పటికీ బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన సుమారు 100 కోట్ల రూపాయల నిధులను ప్రొసీడింగ్లను మార్చి వాటితోనే అరకొర పనులు చేశారు తప్ప కొత్తగా చేసిందేమీ లేదని తెలిపారు. వారు చేసింది కేవలం నియోజకవర్గంలో మండలానికొక సామంత ఎమ్మెల్యేను పెట్టుకుని ప్రభుత్వ భూములను ఎక్కడికక్కడ కబ్జాలు మాత్రం రోజూ చేస్తున్నారని, ఇటీవల గత బిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించిన భూమీని కూడా కబ్జా చేశారని తెలిపారు. జర్నలిస్టుల భూమిని కబ్జాకు పెట్టారంటే వారి ప్రభుత్వం ఎంతకు బరితెగించిందో దీన్ని బట్టి అర్థమవుతుందన్నారు అంతేకాకుండా అన్ని పనుల్లో కమీషన్లు తీసుకోవడమే కాకుండా నియోజకవర్గ ప్రజలను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమ వసూళ్లు చేస్తున్నారని తెలిపారు. బెల్లంపల్లి పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా రహదారులు ఎక్కడికక్కడ గుంతలు పడి తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్న, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సుమారు 350 ఎకరాల్లో ఏర్పాటు చేయదలచిన ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ నేటికీ ప్రారంభం అవకున్నా, బెల్లంపల్లి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో తగినంత వైద్యులు, సిబ్బంది లేక నియోజకవర్గ ప్రజలు వైద్యం అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా, బెల్లంపల్లి పట్టణంలో మిగిలిన సింగరేణి ఇండ్లకు శాశ్వత ఇండ్ల పట్టాలు మంజూరు కాకపోవడంతో లబ్ధిదారులు గోసపడుతున్నా, ఇలా చెప్పుకుంటూపోతే బెల్లంపల్లి నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి హైదరాబాద్ లో, విదేశాల్లో జల్సాలు చేస్తున్న గడ్డం వినోద్ ఇప్పటికైనా కళ్ళు తెరిచి బెల్లంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, రానున్నకాలంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడిస్తామని, అప్పటికీ మార్పు రాకుంటే నియోజకవర్గ ప్రజల కోసం నిరాహారదీక్ష కూడా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో ఓరియంటేషన్ శిక్షణలో జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు

**జమ్మికుంట, జూలై 28 ప్రజాతీర్పు**

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్, ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా సంయుక్త నిర్వహణలో జమ్మికుంట మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులకు ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని సెంచరీ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ శిక్షణకు జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, హాజరయ్యారు. పట్టణాల సమగ్ర అభివృద్ధి, మున్సిపల్ పాలనలో మెరుగైన సేవలందించడం, మౌలిక వసతుల కల్పనపై ప్రజాప్రతినిధులకు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీదేవి, ఎన్ ఐ యు ఎం డైరెక్టర్, డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్, మున్సిపల్ శాఖ జాయింట్ డైరెక్టర్లు, డిప్యూటీ డైరెక్టర్లు, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్యం, మున్సిపల్ నిబంధనలపై వారు ప్రజాప్రతినిధులకు పలు సూచనలు చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జమ్మికుంట కౌన్సిలర్లు ఫిరోజ్, సురేష్, విష్ణు, చంద రాజు, తూర్పాటి చందన, రాజు, తిరుపతి, రాము, అశోక్, యాట్ల సునీతతో పాటు ఇతర కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని వేయి స్తంభాల దేవాలయంలో ప్రత్యేక పూజలు :భూక్య జంపన్న.

**28 జులై (ములుగు ప్రజా తీర్పు న్యూస్ రిపోర్టర్ వెంకట్ ):**



ఇటీవల గుండెపోటుకు గురై సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకుని తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షిస్తూ హనుమకొండలోని చారిత్రాత్మక వేయి స్తంభాల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకుడు భూక్య జంపన్న ఆధ్వర్యంలో ఆలయ అర్చకులతో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, పెద్ది సుదర్శన్ రెడ్డి గారు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల మధ్యకు రావాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తమతో పాటు గోవిందపేట బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ యూత్ అధ్యక్షుడు జన్ను రాంబాబు , బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంపెల్లి రవీందర్,మోహన్ , రాజేష్, నవీన్ , ఉమేష్, శ్రీనివాస్,రాజు, ప్రశాంత్,సంతోష్ , నగేష్ , సుందిలా సంతోష్ , దుర్గం నగేష్ , కావేరి సిద్దార్థ , శ్రీమంతు, రాజేష్ గారు, కొండ గొర్ల దీపక్ , సును కాని రణదీర్, గోగుల సంతోష్ , విజయ్ రెడ్డి, విజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

### నాణ్యమైన విద్య, ఆహారం, పరిశుభ్ర వాతావరణం కల్పించే దిశగా ప్రభుత్వం

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) జులై 28 :**



ప్రభుత్వ గురుకుల పాఠశాల, కళాశాలల్లో విద్యార్థులకు కావలసిన నాణ్యమైన విద్య, ఆహారం, మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలంలోని మున్ననూర్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని స్థానిక శాసనసభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ విద్యార్థులతో నేరుగా ముఖాముఖి మాట్లాడి వారికి అందుతున్న ఆహారం నాణ్యత, వసతి, తాగునీరు, ఇతర సౌకర్యాలపై వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో స్వయంగా అడిగి తెలుసుకుంటూ వారి అభిప్రాయాలను శ్రద్ధగా విన్నారు. అనంతరం విద్యాలయంలోని వంటశాల (కిచెన్), డైనింగ్ హాల్, స్టోర్‌రూమ్, తాగునీటి సౌకర్యాలు, పరిసర ప్రాంతాలను మంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. కొన్ని చోట్ల అపరిశుభ్ర వాతావరణం కనిపించడంతో అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, పరిశుభ్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రిన్సిపాల్‌కు పలు సూచనలు చేశారు. వెంటనే జాయింట్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీ దేవసహాయంకు మంత్రి ఆదేశాలు జారీ చేస్తూ, డైనింగ్ హాల్‌కు సంబంధించిన మరమ్మత్తులు, తాగునీటి సమస్యలు, ఇతర చిన్నచిన్న లోపాలను అత్యవసరంగా పరిష్కరించాలని సూచించారు. సాయంత్రం కల్లా అన్ని సమస్యలను పరిష్కరించి, తీసుకున్న చర్యలపై పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, గురుకుల విద్యాసంస్థల అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది, పాల్గొన్నారు.

## బీర్పూర్ మండలము లో ఫెర్టిలైజర్ షాప్ లో ఆకస్మిక తనిఖీలు

**బీర్పూర్ జులై 28 (ప్రజా తీర్పు )**



బీర్పూర్ మండలంలో పలు గ్రామాల్లో ఫెర్టిలైజర్ షాప్ లలో మండల వ్యవసాయ అధికారి. ఎన్ తిరుపతి ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరిగింది. బిల్లు లు లేని విత్తనాలు, రసాయనాలు, ఎరువులు అమ్మవద్దని. అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని లైసెన్స్ లు కాన్సిల్ చేయడం, స్టాప్ సేల్స్ ఇవ్వడం జరుగుతుందని , రసీదులు తప్పకుండా రైతులకు ఇవ్వాలని, హెచ్చరించడం జరిగింధి అనంతరం షాప్ లలో స్టాక్ రికార్డ్ లు తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్ తిరుపతిఏఈఓ అయ్యోరీ వినోద్ పాల్గొన్నారు

# కురవి మండలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణంలో వేగం పెంచాలి...

### మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్...

**కురవి జులై 28(ప్రజా తీర్పు విలేఖరి)**





యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవన నిర్మాణంలో వేగం పెంచాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి అనుమతులు చేసి ప్రారంభించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవన నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామంలో రెండు పాఠశాలలు మంజూరు కాగా ఒక్కో స్కూలుకు 200 కోట్ల చొప్పున 400 కోట్ల నిధులతో జిల్లాలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అట్టి పనులను సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ మంగళవారం నాడు పరిశీలించారు. తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ (శీబఅస్త్ర ×అుఋు ×త్వస్త్రతీష్వఎ =వంఆఎవత్ఋశ్రీ వాఎష్ట్రశీశీశ్రీం - ˉ××=వా) అనేది తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన ప్రతిష్ఠాత్మక విద్యా కార్యక్రమం. దీని ప్రధాన లక్ష్యం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాల రెసిడెన్షియల్ విద్యను అందించడం కోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి చొప్పున యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ప్రతి పాఠశాలలో 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ (12వ తరగతి) వరకు బోధన ఉంటుందని అన్నారు. ఒక్కో పాఠశాలలో సుమారు 2,560 మంది విద్యార్థులకు వసతి, విద్య అందించేలా రూపకల్పన ఆధునిక తరగతి గదులు, సైన్స్ ఢ కంప్యూటర్ ల్యాబ్స్, డిజిటల్ లెర్నింగ్, గ్రంథాలయం, క్రీడా మైదానాలు, హాస్టల్, భోజనశాల వంటి సదుపాయాలు ఉంటాయన్నారు. మొదటి దశలో బాలికల పాఠశాలలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, పేద మరియు గ్రామీణ విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల స్థాయి నాణ్యమైన విద్య అందించడం. పోటీ పరీక్షలు, ఉన్నత విద్య మరియు ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేయాలని, వాటితో పాటు విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధికి భారీ పెట్టుబడులను ప్రణాళికలో పెట్టింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఈ డబ్ల్యు సి ఇంజనీర్ అరుణ్ కుమార్, కురవి తహసీల్దార్ విజయ, స్థానిక ఎంపీడీవో కె. వీరబాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కూరగాయల అలంకరణ తో మంకాలమ్మకు ప్రత్యేక పూజలు

**శేరిలింగంపల్లి, మాదాపూర్, జూలై 29 (ప్రజాతీర్పు)**

భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం...... గుట్టల బేగంపేట్ లో ని ప్రసిద్ధ శ్రీ మంకాలమ్మ దేవాలయంలో మంగళవారం ఆషాఢ మాస ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి మంగళవారం అమ్మవారికి కూరగాయలతో ప్రత్యేక అలంకరణ చేయడం ఇక్కడి ఆనవాయితీ. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా టమాటా, వంకాయ, బీరకాయ, దొండకాయ, బెండకాయ తదితర వివిధ రకాల కూరగాయలతో అమ్మవారి విగ్రహాన్ని అందంగా అలంకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎం. గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కూరగాయల అలంకరణ చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు, నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ అందజేశారు .ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఆషాఢ మాసంలో చేసే ఈ ప్రత్యేక పూజలతో భక్తుల కోరికలు నెరవేరుతాయని, ప్రతి ఏటా ఇదే తరహాలో పూజలు నిర్వహిస్తామని తెలిపారు.

## వర్షా కాల నేపథ్యంలో..

- పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చేయాలని
- సైడ్ డ్రైనేజ్ సాఫీగా పోయేందుకు అవంతరాలను తొలగించాలి

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి ) జూలై 28**

గార్ల. వర్షా కాల సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని స్థానిక మేజర్ గ్రామపంచాయతీలో పారిశుధ్య చర్యలు ముమ్మరం చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. సైడ్ కాలువలలో నీరు నిలువ ఉండటం వలన చెత్త చెదారం పేరూక పోయి దుర్వాసన వస్తుందని .నీరు నిల్వ ఉండటం ద్వారా దోమలు పెరిగి ప్రజలు వ్యాధుల బారిన పడి ఇబ్బందులును ప్రజలు ఎదుర్కొంటున్నరు, దోమలు విజృంభిస్తున్నవేళ సీజనల్ వ్యాధులైన కలరా, టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ, వ్యాధులకు చిన్న పెద్ద తేడా లేకుండా వ్యాధులకు బారిన పడుతున్నారు.. పంచాయితీలో పాకింగ్ చేయాలని దోమల నివారణ మందులను పిచికారి చేయడం మురుగు కాలువలను శుభ్రం చేయటం నిల్వ నీటిని తొలగించడం వంటి చర్యలు తక్షణమే చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య చర్యలు కొనసాగించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు, ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

## కనిపించని మానసిక వికలాంగుడు ఆచూకీ తెలిస్తే చెప్పండి

### పుట్టుక నుండి మూగ, చౌటి, మానసిక వికలాంగుడు

**(వంజరపు) ఎల్లం ప్రజాతీర్పు ప్రతినిధి మాసాయిపేట్) జులై 28**



మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ మాసాయిపేట్ మండలంలోని పై ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తి పేరు మాలోత్ చింటూ తండ్రి కిమ్య వయసు 19 సంవత్సరాలు, కులం లంబాడా, గ్రామం వెనుక తాండ, నడమితాండ గ్రామపంచాయతీ పుట్టుక నుండి మూగ, చెవిటి మరియు మానసిక వైఖల్యం కలదు. తేదీ 27. 07. 2026 నాడు సాయంత్రం అందజ 5.00 గంటలకు వెనుక తండా లో ఐడియాల్ స్కూల్ బస్సులో ఎక్కి పెద్ద శివనూర్ బస్ స్టాప్ దిగి నాడు, అక్కడి నుంచి కనిపించట్లేదు. ఈ రోజు అతని తండ్రి మాలోత్ కిమ్య తండ్రి సంగ్య ఫిర్యాదు చేయగా, చేగుంట పీస్ యస్ ఐ పి బిక్య నాయక్ గారు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది. ఇట్టి వ్యక్తి గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే చేగుంట ఎస్ఐపి భీక్య నాయక్ చరవాణి కి 8712581724 తెలపాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.



## జమ్మికుంటలో ఈటల రాజేందర్ జమున దంపతుల పెళ్లిరోజు వేడుకలు

### హుజూరాబాద్‌లో నాయకుడు లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది: బీజేపీ శ్రేణులు

**జమ్మికుంట, జులై 28 ప్రజాతీర్పు (వంశీకృష్ణ)**

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ రాజకీయాపై ఈటల రాజేందర్ ప్రభావం ఇప్పటికీ తగ్గలేదనే సంకేతాలు మరోసారి స్పష్టమయ్యాయి. జమ్మికుంట పట్టణంలో ఈటల రాజేందర్ జమున దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలను భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కేక్ కట్ చేసి, ఈటల దంపతులకు హృదయపూర్వక వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ప్రజాసేవ మరింత సుదీర్ఘంగా సాగాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ... ఈటల రాజేందర్ హుజూరాబాద్ నియోజకవర్గం నుంచి వెళ్లిన తర్వాత, ఆయన లేని లోటు ఇక్కడి ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించే బలమైన నాయకత్వాన్ని నియోజకవర్గ ప్రజలు ఇప్పుడు మిస్సవుతున్నారని వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలపై నిలబడే నాయకుడిగా ఈటలకు ప్రజల్లో ఇప్పటికీ చెరగని స్థానం ఉందన్నారు. జమ్మికుంటలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా, మండల, పట్టణ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల మోర్చాల బాధ్యులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట జులై 28 ప్రజాతీర్పు**

హుజూరాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో ఆర్థిక భరోసా కల్పించాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాల అమలులో జాప్యం చేస్తోందని విమర్శిస్తూ, లబ్ధిదారులకు చెక్కులతో పాటు తులం బంగారం కూడా అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని, వీణవంక--జమ్మికుంట ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న కాల్వల పనులను పూర్తి చేసి, కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని రైతులకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భూ రీ-సర్వే, ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 28:**



జిల్లాలో భూ రీ-సర్వే, భూ సంబంధిత దరఖాస్తుల పరిష్కారం, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాలను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు అధికారులను ఆదేశించారు. మంగళవారం పెద్దపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, అనంతరం శాంతినగర్‌లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భూ రీ-సర్వే ప్రక్రియను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని, ప్రజలకు అందించే మీసేవ ధ్రువపత్రాలను నిర్ణీత గడువులో జారీ చేయాలని సూచించారు. భూ భారతి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని, సాదా బైనామా దరఖాస్తుల విషయంలో ప్రతి దరఖాస్తుదారునికి నోటీసులు జారీ చేసి సమగ్ర విచారణ అనంతరం నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం శాంతినగర్‌లో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్, ప్రతి ఓటరుకు సంబంధించిన ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిస్థాయిలో సేకరించి, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. డిజిటలైజేషన్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేసి, ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో తహసీల్దార్ రాజయ్య, రెవెన్యూ అధికారులు, బీఎల్‌వోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నవోదయ 6వ తరగతి ప్రవేశాలకు 31 వరకు దరఖాస్తులు

- డీఈవో జి. శారద

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 28:**



జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2027--28 విద్యా సంవత్సరానికి ఆరో తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే లిజవహర్ నవోదయ విద్యాలయ సెలెక్షన్ టెస్ట్ (జె ఎన్ వి ఎస్ టి--2027)లికు ఈ నెల 31వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద సూచించారు. నవోదయ విద్యాలయ సమితి, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గంగాధర, హుజూరాబాద్, కరీంనగర్, మహదేవ్‌పూర్, మంథని, పెద్దపల్లి, సిరిసిల్ల, సుల్తానాబాద్, వేములవాడ బ్లాకుల్లో ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు జవహర్ నవోదయ విద్యాలయం--కరీంనగర్‌లో ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, మల్యాల, మెట్‌పల్లి బ్లాకులకు చెందిన ఐదో తరగతి విద్యార్థులు జవహర్ నవోదయ విద్యాలయం--జగిత్యాలకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశ పరీక్షను నవంబర్ 28న నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అర్హులైన విద్యార్థులు ఎలాంటి రుసుము లేకుండా ఈ నెల 31వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుకు సంబంధించిన అర్హతలు, అవసరమైన ధ్రువపత్రాలు, ఇతర వివరాల కోసం సంబంధిత జవహర్ నవోదయ విద్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ఐదో తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని డీఈవో జి. శారద కోరారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆర్థిక లబ్ధి పొందాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్ జులై 28**



రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో వరి సాగు కష్టతరమైన నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆర్థికంగా లబ్ధి పొందాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రాయితీ విత్తనాలు, ఎరువుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాగులో ఉన్న భూములకు మాత్రమే రైతు భరోసా పథకం వర్తిస్తుందని, రైతులు ప్రభుత్వ సూచనలను పాటిస్తూ ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆర్థికంగా లబ్ధి పొందాలని తెలిపారు. వరి సాగు మినహా పంట రకాన్ని ఎంచుకోవాలని, తక్కువ నీటి అవసరం గల పంటలను సాగు చేసి లబ్ధి పొందాలని తెలిపారు. ఈ క్రమంలో రైతులకు రాయితీ విత్తనాలు, ఎరువులు అందించడం జరుగుతుందని, రైతులు తమ సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువులు, విత్తనాలు పొందాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వంటశాలను పరిశీలించి ఆహారం తయారీ సమయంలో వంట సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తాండూర్ మండలం ద్వారకాపురం గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల తహసిల్దార్ జ్యోత్స్న, ల్యాండ్ సర్వే ఎ.డి. శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూముల సర్వే, రీ సర్వే తో భూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని, భవిష్యత్తులో భూమి వివాదాలు లేకుండా రికార్డులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రికార్డులు, మోకా, పట్టాదారుల వివరాలు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని భూములకు సంబంధించి హద్దులు నిర్ధారించడం జరుగుతుందని, తద్వారా గ్రామానికి సంబంధించిన భూమి స్పష్టత వస్తుందని, ప్రభుత్వ భూములు సైతం నిర్ధారణ అవుతాయని తెలిపారు. పట్టా కలిగి ఉండి మోకాపై లేకపోవడం, మోకాపై ఉండి పట్టా కలిగి ఉండకపోవడం అంశాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం భూములను ఆక్రమించినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సర్వే ప్రక్రియ సమగ్రంగా నిర్వహించి మ్యాపింగ్ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో భూ సమస్యలు తలెత్తినట్లయితే న్యాయపరమైన చర్యలకు సులభతరమవుతుందని, మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూములలో కబ్జాదారుల జాబితా తయారు చేయడం జరుగుతుందని, పట్టా భూముల సర్వే అనంతరం రికార్డులను సరి చూసి సర్వే నెంబర్ల ప్రకారం హద్దుల నిర్ధారణ జరుగుతుందని, పట్టాలో ఒక సర్వే నెంబరు, మోకాలో ఒక సర్వే నెంబరు అంశాలపై మ్యాపింగ్ ప్రకారం పకడ్బందీగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మ్యాపింగ్ తయారు తర్వాత మార్పులు కష్టతరమని, భూములకు సంబంధించి స్పష్టమైన వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. భవిష్యత్తు భూ లావాదేవీలకు సంబంధించి మ్యాపు లో మార్పులు తప్పనిసరిగా నవీకరించడం జరుగుతుందని, గ్రామంలో దాదాపు 90 శాతం భూములకు శాశ్వత పరిష్కారం జరిగిందని, మిగిలిన భూమి న్యాయస్థానంలో కొనసాగుతున్న వివాదాల తీర్పు అనంతరం పరిష్కారం అవుతుందని తెలిపారు. రీ సర్వే అనంతరం అసలైన అర్హుల పేరిట భూ రికార్డులు ఉంటాయని, నక్షా పకడ్బందీగా రూపొందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం తాండూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి అంజయ్య, తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, వ్యవసాయ అధికారి సుష్మ లతో కలిసి రాయితీ విత్తనాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. రైతులు ప్రభుత్వ సూచనల ప్రకారం పంట సాగు చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న రాయితీ విత్తనాలు, ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# తుంగూరులో ఘనంగా 'మహిళా సభ'...

- మహిళామూర్తుల పిల్లల భవిష్యత్తు కోసం మరోసారి భూ విరాలం ..
- భూ విరాళం తో లైబ్రరీ ఏర్పాటుకు ముందుకు వచ్చిన సర్పంచ్ రాజగోపాల్ రావు..

**బీర్పూర్ జులై 28(ప్రజా తీర్పు )**

బీర్ పూర్ మండలం తుంగూరు గ్రామంలో మంగళవారం ఆర్.ఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన 'మహిళా సభ' అత్యంత ఘనంగా జరిగింది. గ్రామంలోని మహిళల్లో చైతన్యం నింపేలా, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేలా నిర్వహించిన ఈ వేదిక ఒక గొప్ప ఉదారతకు సాక్ష్యంగా నిలిచింది.

**పిల్లల విజ్ఞానం కోసం భూ కేటాయింపు -- 'రాజ గుణం' చాటుకున్న సర్పంచ్**

ఈ సభ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు మహిళామూర్తులను ఉద్దేశించి మాట్లాడుతూ--- పిల్లలు, చదువుకున్న యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా గ్రామానికి మంచి పౌరులుగా ఎదగాలంటే విజ్ఞాన గని అయిన గ్రంథాలయం ఎంతో అవసరమని పేర్కొన్నారు. గతంలో గ్రామపంచాయతీ భవనానికి సొంత భూమిని దానం చేసిన ఆయన, ఇప్పుడు అదే స్థలం ప్రక్కనే నూతన గ్రంథాలయ (లైబ్రరీ) నిర్మాణం కోసం ఉచితంగా భూమిని కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.

**నిధుల మంజూరుకు గ్రంథాలయ సంస్థ చైర్మన్ హామీ**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ సంఘన భట్ల దినేష్ సర్పంచ్ రాజగోపాల్ రావు దాతృత్వాన్ని, దూరదృష్టిని కొనియాడారు. గ్రామానికి ఇలాంటి సర్పంచ్ ఉండడం ప్రజల అదృష్టమని ప్రశంసిస్తూ, త్వరలోనే లైబ్రరీ నిర్మాణానికి కావలసిన నిధులను మంజూరు చేస్తామని సభాముఖంగా హామీ ఇచ్చారు. సర్పంచ్ చేసిన ఈ విరాళం పట్ల గ్రామంలోని మహిళలు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

**సభలో మహిళా హక్కులు, అవకాశాలపై అవగాహన**

ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం, షీ టీమ్స్, లీగల్ అడ్వైజర్లు, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు. మహిళా హక్కులు, ఉపాధి-వ్యాపార అవకాశాలు, న్యాయ సలహాలు, ఫ్యామిలీ కౌన్సిలింగ్ అంశాలపై మహిళలకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్, సర్పంచ్ రాజగోపాల్ రావు, ఉప సర్పంచ్ శీలం లింగన్న, సీడీపీఓ వాణిశ్రీ, ఎస్సై రాజు సఖి కోఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, శ్రీనిధి ఏ ఎం రమాదేవి, ఏపీఎం ప్రమీల,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శైలజ, ఏఎన్ఎం జ్యోతి, యూనియన్ బ్యాంక్ ఆర్ఎస్ఈటిఐ డైరెక్టర్ బాపు, మేనేజర్ రవి,ఐకేపీ సీసీ గంగాధర్, మాజీ ఉప సర్పంచ్ దోసరపు బుచన్న,వార్డు సభ్యులు రవిచంద్ర అనూష, శ్రీనివాస్ లాస్య, మహేష్ మమత, గంగవ్వ, లక్ష్మి, శ్రీనివాస్, తిరుపతి, రాజశేఖర్, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




# కలెక్టర్ ఆదేశాల తో గుండ్రాతిమడుగులో అక్రమ వాటర్ ప్లాంట్ సీజ్ చేసిన కురవి ఎమ్మార్వో...

**కురవి జులై 28(ప్రజా తీర్పు విలేఖరి)**

కురవి మండలం లోని గుండ్రాతి మడుగు గ్రామంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్ ను మంగళవారం స్థానిక కురవి ఎమ్మార్వో విజయ కలెక్టర్ ఆదేశాల మేరకు సీజ్ చేశారు.తనిఖీలో నీటి నాణ్యత లోపాలు ఉన్నట్లు తేలడంతో ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే చర్యలు తీసుకున్నాము.ఇలాంటి అక్రమ ప్లాంట్ల పై ఇకపై కూడా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.స్థానికుల ఫిర్యాదు మేరకు అధికారులు తనిఖీ చేయగా ప్లాంట్ వద్ద ఎటువంటి అనుమతులు, ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ (ఖీూాూ×) లైసెన్స్ లేవని గుర్తించారు.అంతేకాకుండా ఉత్పత్తి చేస్తున్న తాగునీటి లో నాణ్యత లోపాలు ఉన్నట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు.ఈ నేపథ్యంలో ప్రజారోగ్యానికి హానికరంగా ఉన్నందున వెంటనే ప్లాంట్ ను సీజ్ చేసి,మెషినరీ,ఫిల్లింగ్ యూనిట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎమ్మార్వో తెలిపారు.అక్రమంగా వాటర్ విక్రయిస్తున్నట్లు ఆధారాలు లభించాయని,ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సురక్షితమైన తాగునీరు అందజేయాల్సిన బాధ్యత ఉందని,అనుమతులు లేకుండా నడుస్తున్న ఏ ప్లాంట్ ను ఉపేక్షించబోమని కలెక్టర్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని స్థానిక తహసీల్దార్ విజయ పేర్కొన్నారు.ప్రస్తుతం ప్లాంట్ పై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్,జి పి ఓ, ప్రభుత్వ అధికారులు తదితరులు ఉన్నారు.

# మత్స్యశాఖ అధ్యక్షులుగా కొలువుల నరేష్

**నర్సంపేట 28 జూలై( ప్రజా తీర్పు న్యూస్ రిపోర్టర్ వెంకట్ )**




మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నాడు వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి ఎం.శ్రీనివాస్ సమక్షంలో నూతన పాలకవర్గాన్ని నియమించారు.పట్టణ మత్స్యశాఖ అధ్యక్షులుగా కొలువుల నరేష్, ఉపాధ్యక్షులుగా, బయ్య భాస్కర్, కార్యవర్గ సభ్యులుగా,అన్నెబోయిన రాము,కలవేని రాజశేఖర్, కీసరి రాజేష్,కుంట సురేష్, గొర్రె రమేష్,దున్ని కుమారస్వామి, యాట వెంకన్నలకు నియమిత పత్రాలను అందజేసి గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సభ్యులు పాల్గొన్నారు

# భారత వాయుసేనలో చేరండి

## గీతం విద్యార్థులకు పిలుపునిచ్చిన ఐఏఎఫ్ అధికారి దీపక్ భరద్వాజ్

**పటాన్ చేరు ప్రజాతీర్పు ప్రతినిధి**

భారత వైమానిక దళం (ఐఏఎఫ్)లో అధికారులుగా లేదా అగ్నివీరులుగా చేరి దేశ సేవ చేయాలని గీతం విద్యార్థులను భారత వాయుసేనకు చెందిన మాస్టర్ వారెంట్ ఆఫీసర్ దీపక్ భరద్వాజ్ ప్రోత్సహించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో 'భారత వైమానిక దళ నియామకం: అభివృద్ధి వాహనం -- వృత్తి మార్గదర్శనం' అనే అంశంపై మంగళవారం నిర్వహించిన చర్చాగోష్ఠిలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఐఏఎఫ్ సహకారంతో, గీతం ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సాయుధ దళాలలో వృత్తి అవకాశాల గురించి విద్యార్థులలో అవగాహన కల్పించారు. పలువురు వాయుసేన అధికారుల బృందంతో వచ్చిన దీపక్ భరద్వాజ్, విద్యార్థుల ప్రయోజనం కోసం భారత వైమానిక దళ సామర్థ్యాలను ప్రదర్శించే ఒక మొబైల్ ఎగ్జిబిషన్, సిములేషన్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు సమావేశాన్ని ఉద్దేశించి దీపక్ భరద్వాజ్ మాట్లాడుతూ, యూపీఎస్సీ, ఏఎఫ్ క్యాట్, ఎన్.సీ.సీ. స్పెషల్ ఎంట్రీ ద్వారా పర్మనెంట్ కమిషన్ లేదా షార్ట్ సర్వీస్ కమిషన్ తో ఐఏఎఫ్ లో చేరవచ్చున్నారు. ఒకసారి ప్రవేశ స్థాయి అధికారిగా చేరాక, వైమానిక దళాధిపతి (చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్) పదవి వరకు ఎదగొచ్చని చెప్పారు. అలాగే ఫ్లయింగ్, టెక్నికల్, గ్రౌండ్ డ్యూటీ విభాగాలతో పాటు, ప్రతి విభాగానికి కావలసిన అర్హతా ప్రమాణాలు, అవసరమైన అర్హతల గురించి కూడా ఆయన విపులంగా తెలియజేశారు. అంతే కాకుండా, ఎయిర్ ఫోర్స్ సెలక్షన్ బోర్డు (ఐఎఫ్ఎస్బీ) ప్రక్రియను కూడా ఆయన వివరించారు. ఇందులో రాత పరీక్షలు, వ్యక్తిత్వ మదింపు, మానసిక పరీక్షలు, గ్రూపు టాస్క్ లు, ఇంటర్వ్యూలు, వైద్య



పరీక్షలు, ప్రతిభ ఆధారిత ఎంపిక వంటి అంశాలు కూడా ఉంటాయన్నారు. శాస్త్రీయ, పారదర్శకమైన ఎంపిక విధానాన్ని ప్రస్ఫుటీకరిస్తూ, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, నిబద్ధతతో సిద్ధం కావాలని ఆయన ప్రోత్సహించారు. వైమానిక దళ వృత్తి వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, దీపక్ భరద్వాజ్ ఆకర్షణీయమైన జీతభత్యాలు, సదుపాయాలతో కూడిన వసతి, సమగ్ర వైద్య సంరక్షణ, విద్యావకాశాలు, సెలవు ప్రయోజనాలు, బీమా సౌకర్యం, సాహస కార్యకలాపాలు, వృత్తిపరమైన అభివృద్ధి గురించి మాట్లాడారు. భారత వైమానిక దళం పరిణామం, జాతీయ భద్రత, సైనిక లాజిస్టిక్స్, మానవతా సహాయం, విపత్తు సహాయం, క్షతగాత్రుల తరలింపులో దాని కీలక పాత్రలతో పాటు 1965, 1971 ఇండో-పాక్ యుద్ధాల సమయంలో దాని సహకారం గురించి కూడా ఒక అవలోకనాన్ని అందించారు. ఐఏఎఫ్ ఆధునిక యుద్ధ విమానాలు, రవాణా విమానాలు, హెలికాప్టర్లు, గగనతల నిఘా వ్యవస్థలను ఆయన విద్యార్థులకు పరిచయం చేశారు. తొలుత, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ వేణు కుమార్ నాటి అతిథులకు స్వాగతించి, సత్కరించగా, కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ మహమ్మద్ అక్తర్ ఖాన్, ఇంజనీరింగ్ విద్యార్థులకు వృత్తి అవగాహన కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. అధ్యాపక బృందం, విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ఐఏఎఫ్ అధికారులతో తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

